



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





హైదరాబాద్ సంపుటి:05 సంచిక :275 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 15 - ఏప్రిల్ - 2026

## నంద్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం



### పదెకరాల్లో మొక్కజొన్న దగ్ధం

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటుచేసుకుంది.

కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 10 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది.

నంద్యాల జిల్లా, ఏప్రిల్14 : నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు పదెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది. మిగతా..2లో

## రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.

సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని..

ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు.

ఢిల్లీ, ఏప్రిల్ 14 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, మిగతా..2లో

### పాదయాత్రకు వెళ్లే ముందు.. కవిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పు

### కేటీఆర్ పై మహేశ్ గౌడ్ ధ్వజం



- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్ ఏం చేసినా ప్రజలు క్షమించరని వ్యాఖ్య
- కవిత ద్వారా అన్ని విషయాలు బయటపడుతున్నాయన్న టీపీసీసీ చీఫ్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై, ఆ పార్టీ అగ్రనేతలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన ఆయన ఆరోపించారు.

## ఎండల్లో బయటకు రావొద్దు..

## ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు

- ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు.
- రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు.
- బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు.



హైదరాబాద్, ఏప్రిల్ 14 : ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా మిగతా..2లో

### ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు

## చేస్తున్నాయి

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు.

ఖమ్మం జిల్లా, ఏప్రిల్14 : దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మిగతా..2లో



### ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..

## 10 మంది మృతి



- ఛత్తీస్‌గఢ్‌లోని సక్తి జిల్లాలో వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది.
- బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఢిల్లీ : ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో

### వారికి క్షమాపణలు చెప్పిన మోదీ

### SPG ప్రోటోకాల్ వదిలి నూతన వధూవరులకు ఆశీస్సులు

- ప్రోటోకాల్‌ను అతిక్రమించి వివాహ అతిథుల వద్దకు వెళ్లిన ప్రధాని
- తన వల్ల ఇబ్బంది కలిగినందుకు క్షమించండంటూ నమస్కారం



ఢిల్లీ : బంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిలిగుడికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్ పీజీ ) భద్రతా ప్రోటోకాల్‌ను సైతం పక్కన పెట్టి, ఓ రిసార్ట్‌లో ఉన్న పెళ్లి అతిథుల వద్దకు స్వయంగా వెళ్లారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాకుండా, తన రాకతో ఇబ్బందిపడ్డందుకు అక్కడ ఉన్న వారికి ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పారు. ప్రధాని చేసిన ఆ పనికి అక్కడ ఉన్న అతిథులు ఎంతగానో కొనియాడారు. మోదీపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయన వల్ల తమకు ఏమాత్రం అసౌకర్యం కలగలేదని అక్కడి వాళ్లు చెప్పారు. అంతేకాకుండా, వారిలో చాలామంది “మోదీ- మోదీ“ అని నినాదాలు చేయడం ప్రారంభించారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బంగాల్ లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఉత్తర బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 23న జరగనున్న నేపథ్యంలో ప్రచారాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ ఏప్రిల్ 12న సిలిగుడికి చేరుకున్నారు. శనివారం బగ్డోగ్రా విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, మిగతా..2లో

### రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు

## ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది




ఢిల్లి : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బీజేపీ ఆరెస్సెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్వేషంతో నిండిన బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని ఆరోపించారు.

### అమరావతి డిజైన్ల పేరుతో

## రూ. 400 కోట్ల అవినీతి

### బుగ్గన రాజేంద్రనాథ్



- అమరావతికి లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్నారని బుగ్గన మండిపాటు
- దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలో నిర్మాణ ఖర్చు ఉందని ఆరోపణ
- అమరావతి కోసం రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెడుతున్నారని మండిపాటు

### దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్, మేధా టవర్స్‌లో 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించిన సీఎం



అమరావతి : అద్భుత ఘట్టానికి అమరావతి వేదికైంది. దేశంలోనే తొలి క్వాంటం ఫెర్టిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని కొనియడారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్ లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎస్ఆర్ఎం నుంచి మేధా టవర్స్ లోని టెస్ట్ బెడ్ ను సీఎం వర్చువల్ గా ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరం మేధా టవర్స్ లో 2 వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ఏర్పాటయ్యాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారంతో క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటు చేశారు. మిగతా..2లో

### దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర... జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి



అమరావతి : కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అమరావతి డిజైన్ల పేరుతో రూ. 400 కోట్ల అవినీతి

అమరావతి : రాష్ట్ర రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరును వైసీపీ నేత, మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్రంగా విమర్శించారు. ఈరోజు కర్నూలులో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి ప్రభుత్వానికి రూ. 5 వేల కోట్లు కూడా లేవని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల జీతాలకు డబ్బుల్లేవని చెబుతూ... అమరావతిలో మాత్రం లక్షల కోట్లు ఖర్చు చేస్తామనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలోనే నిర్మాణ ఖర్చులు విపరీతంగా ఉన్నాయని, కేవలం డిజైన్ల పేరుతోనే రూ. 400 కోట్ల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. జరుగుతున్న అవినీతి చూసి దేవుళ్లు కూడా భయపడే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎప్పుడూ అమరావతి గురించే మాట్లాడుతారు తప్ప, వెనుకబడిన ప్రాంతాల గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. మావిగన్ ప్రతిపాదనతో కేవలం రూ. 20 వేల కోట్లతో రాజధాని నిర్మించుకోవచ్చని అన్నారు. అమరావతి ప్రాంతం రాజధానికి అనువైనది కాదని గతంలో శివరామకృష్ణన్ కమిటీ చెప్పిందని ఈ సందర్భంగా వెల్లడించారు. వికేంద్రీకరణ అంటే ముఖ్యమంత్రికి ఎందుకు కోపమని ఆయన నిలదీశారు. శ్రీబాగ్ ఒడంబడిక, పెద్దమనుషుల ఒప్పందం వంటి చారిత్రక అంశాలు చంద్రబాబుకు తెలుసా? అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని విమర్శించారు. కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు అమరావతిని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నంద్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

## పదెకరాల్లో మొక్కజొన్న దగ్ధం

చేతికి వచ్చిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ప్రమాదం ఎలా జరిగిందంటే..?

స్థానికులు, అధికారుల సమాచారం ప్రకారం.. పొలంలో మొక్కజొన్న కోత పూర్తయిన తర్వాత కింద రాలిపోయిన కంకులను ఏరుకునేందుకు చంద్రకళ అనే మహిళ ప్రయత్నించింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న చొప్పను తొలగించడానికి ఆమె నిప్పంటించింది. అయితే, గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాలకు వేగంగా విస్తరించాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న మరిన్ని పొలాలకు మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి..**

అప్పులు చేసి సాగు చేసిన పంట కాలిపోవడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, పరిహారం అందించి ఆదుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేశారు.

**అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు..**

వేసవి కాలం, వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పొలాల్లో చెత్తను కాల్చడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. చిన్న అజాగ్రత్త పెద్ద ఆస్తి నష్టానికి దారితీస్తుందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

## ఎండల్లో బయటకు రావొద్దు..

## ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు

ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## పాదయాత్రకు వెళ్లే ముందు..

## కవిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పు

బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పదవులు కోల్పోయి విలవిలలాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేస్తాననడంపై స్పందిస్తూ... ఆయన ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ను క్షమించే పరిస్థితి లేదని అన్నారు. పదేళ్లలో చేసిన అరాచకాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. కేటీఆర్ పాదయాత్రకు వెళ్లే ముందు, తన చెల్లెలు కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. సంతోష్ రావు సంతోషం వెనుక ఉన్న రహస్యం ఏంటి హరీశ్ రావు ఆనందం వెనుక ఉన్న దోపిడీ ఎంత? అనే విషయాలు కవిత ద్వారానే బయటపడుతున్నాయని సెటైర్లు వేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అడుగుతున్న ఆర్థిక లెక్కలకు సమాధానం చెప్పలేక కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని అన్నారు. పదేళ్లపాటు అధికార ముసుగులో అడ్డగోలుగా దోపిడీ చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రజల ఆదరణ కోల్పోయి పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకం

తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలి.. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా సీఎం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. సీఎం వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్

## ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శించారు. బంగాల్‌లోని ఉత్తర్‌దినౌజ్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "బంగాల్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోరులో బీజేపీ పార్టీ ఉంది. వారిది విద్వేషపూరిత భావజాలం, హింసను ప్రేరేపిస్తారు. వారి ప్రధానమంత్రి కూడా ఒక రాజీ పడిన వ్యక్తి, అలాంటి వారి గురించి మాట్లాడాల్సిన అవసరమే లేదు. అదేవిధంగా, బంగాల్‌లో టీఎంసీ పార్టీ కూడా ఉంది. ఈ టీఎంసీ పార్టీయే బీజేపీకి దారి చూపిస్తోంది. ఒకవేళ టీఎంసీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించి ఉంటే, మీకు సరైన ఉపాధిని కల్పించి ఉంటే, ద్వేషాన్ని వ్యాప్తి చేయకుండా ఉండి ఉంటే, అప్పుడు ఇక్కడ బీజేపీకి చోటే ఉండేది కాదు. అసలు బంగాల్‌లో బీజేపీ ఎక్కడా కనిపించేది కూడా కాదు."

**- రాహుల్‌గాంధీ, లోక్‌సభ విపక్ష నేత**

'బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది'

మరోవైపు, బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు సీఎం మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వమే అవకాశం ఇచ్చిందని దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన టీఎంసీ, ఆ పని చేయలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఐదు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని సీఎం మమతా వాగ్దానం చేశారని, అయితే, రాష్ట్రంలో మాత్రం 84 లక్షల మంది యువత నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..10 మంది మృతి

10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్ - ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్ ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్ గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయమని సీఎం అన్నారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్ ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకుందని తెలిపారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్ లు ఏర్పాటు చేశారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉపయోగపడేలా ఉంటాయని వెల్లడించారు. డిసెంబరు నుంచి క్వాంటం వ్యాలీ ప్రారంభం: రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, సైబర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సాంకేతికతను అనుసరించటం కాకుండా దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపీ ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ తో పాటు ప్రతీ 1000 మందికి ఒక స్టార్టప్ ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం సంస్థల భాగస్వామ్యంతో లక్షలాది మందిని క్వాంటం రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టంచేశారు. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో భవిష్యత్తును నిర్మిస్తున్నామని అన్నారు. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉందన్నారు. క్లైమేట్ మోడలింగ్ లాంటి అంశాలను చేపట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్‌లలో విస్తృతంగా ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర... జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి,



పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. "మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.

**ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి..**

నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ. 22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం..**

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# వారికి క్షమాపణలు చెప్పిన మోదీ- SPG ప్రోటోకాల్ వదిలి నూతన వధూవరులకు ఆశీస్సులు

మొదటి పేజి తరువాయి



అక్కడి నుంచి సుమారు 13 కిలోమీటర్ల పొడవున రోడ్‌షో నిర్వహించారు. అనంతరం, ప్రధాని రాత్రి బస కోసం సిలిగుడి పరిసర ప్రాంతంలోని 'మేఫెయిర్ టీ రిసార్ట్'లో ఏర్పాట్లు చేశారు అధికారులు. అయితే, ప్రధాని రాకతో శుక్రవారం నుంచే ఆ రిసార్ట్ చుట్టు పక్కల ప్రాంతం అంతా భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా ఉత్తర బంగాల్‌కు చెందిన ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త కుమారుడి వివాహం అదే రిసార్ట్‌లో జరుగుతోంది. దీంతో రిసార్ట్‌కు వచ్చిన పెళ్లి అతిథులు కఠినమైన భద్రతా తనిఖీలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎక్కడికక్కడ కదలికలపై ఆంక్షలు విధించడంతో కొంత అసౌకర్యం నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన ప్రధాని మోదీ, ఆదివారం ఉదయం కవాఖాలిలో జరిగే బహిరంగ సభకు బయలుదేరే ముందు ఓ విన్నూత నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ఎస్ పీజీ ప్రోటోకాల్ ప్రకారం ప్రధాని ఒంటరిగా ప్రజల్లోకి వెళ్లడం అరుదు. అయినప్పటికీ ఆయన ఆ నియమాన్ని పక్కన పెట్టి, నేరుగా పెళ్లి జరుగుతున్న ప్రాంగణానికి వెళ్లారు.

**మోదీ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు**

అక్కడ ఉన్న అతిథులను కలిసిన మోదీ, చేతులు జోడించి నమస్కారం చేస్తూ మాట్లాడారు. "నా వల్ల మీకు చాలా ఇబ్బంది కలిగింది. దయచేసి నన్ను క్షమించండి" అని వినయంగా అన్నారు. అంతేకాకుండా కొత్తగా వివాహం అయిన జంటకు ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రధాని ప్రవర్తన పట్ల నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ వీడియో ప్రామాణికతను ఈటీవీ భారత్ స్వతంత్రంగా ధృవీకరించలేదు.

**బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరం**

ఇదిలా ఉండగా, బంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. 294 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ సారి రెండు విడతల్లో (ఏప్రిల్ 23, 29) తేదీల్లో జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ముఖ్యంగా అధికార పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అయితే, ఎలాగైనా సరే ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం మమతా బెనర్జీ పావులు కదుపుతూ ముందుకు వెళ్తున్నారు.

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం : ప్రధాని మోదీ

దెహ్రాదూన్ పర్యటనలో ప్రధాని మోదీ

దిల్లీ, దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం

హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

ఢిల్లీ : డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత దేశవ్యాప్తంగా రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించిందని కొనియాడారు. మంగళవారం దిల్లీ-దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'ఈ రోజు అంబేద్కర్ జయంతి. ఆయనకు నేను హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. అంబేద్కర్ సామాజిక న్యాయానికి జీవితాంతం పోరాడారు. అదే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రగతి సాధ్యం అవుతుంది. ఆర్టికల్370 రద్దు తర్వాత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు కూడా ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని మన రాజ్యాంగం మన నుంచి ఆశిస్తోంది. ఉత్తరాఖండ్ దీనిని ముందుకు తీసుకువెళ్లి దేశానికి ఒక మార్గాన్ని చూపింది' అని ప్రధాని మోదీ తెలిపారు.



**'2029 నుంచే అమలు కావాలి'**

నాలుగు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంట్ నారీశక్తి వందన్ అదినియం ఆమోదించిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మన సోదరీమణులు, అడబిడ్డల సంక్షేమం, రక్షణ, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అనేది డబుల్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యాల్లో ఒకటి. శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అన్ని పార్టీలు ముందుకొచ్చి ఈ గొప్ప బిల్లుకు మద్దతు ఇచ్చాయి. మహిళలకు లభించిన ఈ హక్కు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. 2029లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతూ ఉంటాయి. 2029 నుంచే ఈ రిజర్వేషన్లు అమలు కావాలి. ఇది దేశంలో ప్రతీ సోదరి, ఆడవిడ్డ కోరిక. మాతృశక్తి ఆకాంక్షను గౌరవిస్తూ ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చలు జరుగుతాయి. మహిళలకు సంబంధించిన ఈ పనిని అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయంతో పూర్తి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేవభూమిని శుభ్రంగా ఉంచండి : ప్రధాని మోదీ**

హరిద్వార్‌లో జరగబోయే కుంభమేళాను వైభవోపేతంగా, దివ్యంగా, పరిశుభ్రంగా నిర్వహించాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ప్లాస్టిక్ సీసాల కుప్పలు, చెత్తా చెదారం దేవభూమి పవిత్రతకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల, మన పుణ్యక్షేత్రాలైన దేవభూమి ప్రదేశాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా కూడా జరగనుంది. ఈ విశ్వాస సంగమాన్ని దివ్యంగా, వైభవంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మనం అన్ని విధాలా కృషి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఏడాది పొడవునా టూరిజం అవసరం'**

ఉత్తరాఖండ్‌లో 12 నెలల పర్యటకం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో కూడా పర్యటకులను ఆకర్షించేలా రాష్ట్రం ముందుకు వస్తోందని చెప్పారు. వింటర్ టూరిజం, వింటర్ స్పోర్ట్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఉత్తరాఖండ్ ప్రముఖ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రధాని తన 2023 పర్యటనలో కైలాస్, ఓం పర్వత్ సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. స్థానికులకు ఉపాధి అవకాశాలను పెంచిందని తెలిపారు. ఉత్తరాఖండ్ సహజ అందాలను, పవిత్రతను కాపాడితేనే పర్యటకం దీర్ఘకాలంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. దిల్లీ-దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ వల్ల ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి సుమారు 3 గంటలకు తగ్గనుంది. 213 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల ఎకనామిక్ కారిడార్‌ను 12వేల కోట్లతో నిర్మించారు. మొదట సహారన్‌పూర్‌లో ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఎలివేటెడ్ సెక్షన్‌లో వన్యప్రాణుల కారిడార్‌ను ప్రధాని పరిశీలించారు. సహారన్‌పూర్, దెహ్రాదూన్ వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. దెహ్రాదూన్ సమీపంలోని మా దత్ కాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంబేద్కర్ నివాళులర్పించిన సర్పంచ్ మ్యకల స్వర్ణలత



**విజేత,కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, తీగలకుంటపల్లి గ్రామంలో కులమత రహిత ఆధునిక భారతదేశం కోసం జీవితకాలం పోరాటం చేసిన రాజ్యాంగ నిర్మాత మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తీగలకుంటపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యాటల మహేందర్ తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల మహేష్, కార్యదర్శి గౌతమ్, వార్డ్ సభ్యులు జాలిగాం మనీషా, సంపత్ దయ్యాల, స్వప్న, మహేందర్ పెరుగు, సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, యటల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళ సంఘం సిఎ శనగరం పద్మ, అంగన్వాడి టీచర్ దనాబోయన సమ్మవ్వ, కరోబార్ మెట్టు వెంకట్ రెడ్డి, ఆశ వర్కర్స్ పుష్ప, రేవోజు లావణ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న ప్రత్తిపాటి





**విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట పట్టణంలో నరసరావుపేట రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించినఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో గొప్ప అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఐ ఎన్ టి ఎస్ ఓ ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి మొదటి బహుమతి విజేతలకు ట్యాబ్స్,రెండవ బహుమతి స్మార్ట్ వాచీలు, మూడవ బహుమతి రెడ్ బోల్డ్ బ్యాగ్స్,నాలుగవ బహుమతి స్పోర్ట్స్ వాచీలు, ఐదవ బహుమతి లంచ్ బాక్సులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన కూటమి నాయకులు







**విజేత గోపాలపురం:** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో బాబా సాహెబ్ "డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి"వేడుకల్లో దేవరపల్లి తెలుగుదేశం జనసేననాయకులు , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఉప్పులూరి నోమేంద్ర రామారావు మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి సువర్ణా రాజు దేవరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నందిగం శ్రీధర్ జనసేన పార్టీ అధ్యక్షులు కంభాల సత్తిబాబు కాత్రు బీమరాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ మార్గం అనుసరణీయం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** డాక్టర్ అంబేద్కర్ మార్గం అనుసరణీయమని ప్రతీ ఒక్కరూ ఆ మార్గం లో నడిచినప్పుడే సమాజం సమగ్ర అధివృద్ధి సాధిస్తుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరి అప్పిరెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంటరానితనం అనే సామాజిక రుగ్మతను నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఏపిపి కుసులూరి శివరామకృష్ణ మాట్లాడుతూ, "సమీకరించు బోధించు పోరాడు" అనే మహోన్నత నినాదంతో సమాజాన్ని చైతన్యపరిచిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఏజీపీ ర్లపాటి మోషే మాట్లా డుతూ, అణగా రిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జి చంద్రశేఖర్, ట్రెజరర్ కె. కనకదుర్గ మహాలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.ప్రవీణ్ ప్రకాష్, అసోసియేషన్ సభ్యుడు తెన్నేటి జగ్జీవన్, సీనియర్ న్యాయవాదులు శిరిగినీడి విజయకృష్ణ, తోట రాంబాబు, దూలం విజయకుమార్, జి. ద్వారకానాథ్, సాయి కృష్ణ, ఉంగరాల శివకుమార్, చెప్పుల శ్రీనివాస్, ఎం. సత్యవాణి, డి. వీరాస్వామి, ఎం. ఉదయ్భాస్కర్, డి. రామావతారం, ఈ. నరసింహ మూర్తి,ఏలూరు న్యాయవాది కంకట నవీన్ బాబు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఆర్టీసీ విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తుంది.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు చెప్పుకోవడానికి మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం మరియు కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై గత ప్రభుత్వం 9 సెప్టెంబర్ 2023న కమిటీ ఏర్పాటు చేసిందని ఎన్నికల షెడ్యూల్ కు 10 రోజులకు ముందు హడావిడిగా విలీనం అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా,కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, జీఎడి సెక్రటరీ, రోడ్డు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఆర్టీసీ ఎండీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు.కమిటీ ఏర్పాటు అయిన 10 రోజుల్లోనే అక్టోబర్ 10, 2023న ఎన్నికల షెడ్యూల్ విడుదలై, నవంబర్ 30న ఎన్నికలు జరిగి, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయని చెప్పారు. డిసెంబర్ 7, 2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కుదురక ముందే మార్చ్ 16, 2024న లోకసభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో జూన్ 6 వరకు సుదీర్ఘంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు మహా లక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఆర్టీసీ సేవలను బలోపేతం చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఉనికికే ప్రశ్నార్థకంగా ఉన్న ఆర్టీసీ, ప్రస్తుతం 90కి పైగా డిపోలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం ఈ మూడు అంశాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై సంస్థ మరియు ఉద్యోగుల అంశాలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యయనం అవసరమని చెప్పారు.ప్రస్తుతం ఆర్టీసీ క్రమంగా కోలుకుంటున్న సమయంలో సమ్మె నిర్ణయం సరైంది కాదని, ఇది సంస్థకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని విజ్ఞప్తి చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.1205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని, రూ.690 కోట్లుగా ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని చెప్పారు.ఇప్పటి వరకు 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టడంతో పాటు, 1134 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయని, త్వరలోనే వారు విధుల్లోకి రానున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# కొలబురేషన్, ఎక్స్ఛేంజ్ విధానంతో విద్యార్థుల భవిష్యత్తు ఎంతో అభివృద్ధి







## జపాన్ ఎడ్యుకేషనల్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ బృందం.

## ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ ను సందర్శించిన జపాన్ బృందం.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలంలోని కోహెడ రోడ్డులో గల ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ ను జపాన్ ఎడ్యుకేషనల్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ జపాన్ బృందం జపాన్ ఇంటర్నేషనల్ కోఅపరేషన్ ఏజెన్సీ అడ్వైజర్ అకిరా కురియామ, జెఇసిఐ ఫౌండేషన్ అధ్యక్షులు సీఈవో కెప్టెన్ రాజ్ అధికారి, జెఇసిఐ ప్లేస్ మెంట్ డైరెక్టర్ ఆదిత్య చెప్పారియా, జెఇసిఐ జపాన్ రిప్రజెంటివ్ అడ్వైజర్ హిరోకి ఆదాచి, నార్తన్ రీజియన్ ఐటీ డెవలప్మెంట్ కోలబురేషన్ ఆర్గనైజషన్ చైర్మన్ సుయొషి తుకస, జపాన్ కరాటే అసోసియేషన్ వైస్ చైర్మన్ కాజునారి మసుమోటో సందర్శించారు.వీరికి చైర్ పర్సన్ చైర్మన్ శిరీష్ తొర్లపాటి, డైరెక్టర్లు శ్రీనివాసలు పోల, హనీష్,నవ్య పోల అకాడమిక్ కోఆర్డినేటర్ అనుపమ పుష్పగుచ్చాలు అందించి,విద్యార్థుల డ్రిల్ తో ఘన స్వాగతం పలికారు. జెఇసిఐ జపాన్ బృందం పాఠశాలలో ప్రతి తరగతి గదులను,విద్యార్థులకు ఉపాధ్యాయులు బోదించే విద్యా బోధన పద్ధతులను, జీవ, రసాయన, భౌతిక శాస్త్ర ల్యాబ్లను, లైబ్రరీ, డాన్స్ హాల్, మ్యూజిక్ ఆడిటోరియం, ప్లే గ్రౌండ్ వాటిని సందర్శించారు. అనంతరం విద్యార్థులతో పలు విషయాలపై ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జపాన్ బృంద అధినేతలు సమాధానలు చెప్పారు. అనంతరం జపాన్ బృందం అధినేతలు మీడియాతో మాట్లాడుతూ.... విద్యావ్యవస్థలో ఇరుదేశాలు సమన్వయంతో పనిచేయడంతో విద్యార్థుల మానసిక స్థితి, అలవాట్లు, ఏకాగ్రత తత్వం మరింత మెరుగుపడి మరింత విద్యలోనూ అద్భుతంగా రానిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జపాన్ ఎడ్యుకేషన్ సెంటర్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫౌండేషన్ తో కోలాబరేట్ అవడంతో విద్యావ్యవస్థ విద్యార్థుల్లో కొన్ని మార్పులు జరిగి అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. మొట్టమొదట విద్యార్థులు స్వీయ స్వచ్ఛత పాటిస్తూ, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండి చదువులో రాణిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కొలబురేషన్, ఎక్స్ఛేంజ్ విధానంతో విద్యార్థుల భవిష్యత్తు ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆశ భావం వ్యక్తం చేశారు.అటు జపాన్ ఇటు ఇండియా రెండు అభివృద్ధి చెందుతున్న దేశాలని ఇలాంటి స్నేహబంధంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరుతాయన్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ...... జపాన్ బృందంతో తమ పాఠశాల సంయుక్తంగా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని దీంతో విద్యార్థులు మంచి మేధాశక్తి భవిష్యత్తులో అద్భుతమైన విజయాలు సాధిస్తారని నమ్మకం ఉందని తెలిపారు. తమ పాఠశాలలో విద్యలోనే కాకుండా ఇతర కార్యకలాపాల్లో సైతం మంచి శిక్షణ ఇస్తున్నామని, మానసిక వికాసం, సంగీతం నృత్యం క్రీడలు అదేవిధంగా సమాజంలో ఎలా ఉండాలో, భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే మెలకువలను సైతం నేర్పుతామని, విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలో బోధనలు జరుగుతాయన్నారు.తమ ఐరిస్ ఫ్లోరిస్ట్ వరల్డ్ స్కూల్ కు ఇంత మంచి అవకాశం రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సమాజ నిర్మాత అంబేద్కర్

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** కుల మతాలకు అతీతంగా, ప్రతి మనిషి అభివృద్ధి చెందే విధంగా కృషి చేసిన ఒక ఆధునిక, అభ్యుదయ సమాజ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు . పెంటపాడు మండలం, పెంటపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారతదేశ సమాజాన్ని మూఢనమ్మకాల నుంచి, కుల వివక్షల నుంచి అభ్యుదయ మార్గంలో నడిపించిన మహా మనిషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బొలిశెట్టి కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. దళితు లకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ప్రగతి మార్గంలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ ఇచ్చిన సదావకాశా న్ని దుర్వినియోగం చేయకుం డా దళితులంతా అభ్యుదయం సాధించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో దళితులకు తీరని అన్యాయం చేశారని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో,ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దళితుల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని చెప్పారు . పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అభినందించారు. ఆమె కుమారుడు డాక్టర్ వంశీ ధన సంపాదన మీదే దృష్టి పెట్టకుండా సమాజ సేవకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. చిత్తశుద్ధితో పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని దళితులు, బీసీలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు బలపరచాల ని,అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాత డాక్టర్ వంశీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాటల మనిషి కాదని, చేతల మనిషని అన్నారు.అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఎమ్మెల్యే సహకారం వల్లే పూర్తి చేయగలిగామని అన్నారు. నిజాయితీపరుడు,కార్యదక్షుడు అయిన ఎమ్మెల్యే బొలిశెట్టి కి,ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తామని డాక్టర్ వంశీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి ప్రసాద్,పుల్లా బాబి, చాపల రమేష్, కసిరెడ్డి మధులత, కొవ్వూరి లక్ష్మారెడ్డి, దాసరి అప్పన్న, కొనగల హరినాథ్, దాసరి శ్రీనివాస్, పైబోయిన వెంకటరామయ్య, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్ యాదవ్, అడబాల మురళి, బేతినగిరి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, మలపాక చిట్టి,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అసమానతలను రూపుమాపిన అంబేద్కర్





**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసి సామాజిక అసమానతలను రూపుమాపిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని పలువురు బిజెపి నేతలు ఘనంగా నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రీ ప్రభాకర్ బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓ బి సి మోర్చా జోనల్ ఇన్చార్జ్ అయినం బాలకృష్ణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం జగపతి రామయ్య, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు విఆర్వీఎల్ నారాయణ, రాజు, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కంచర్ల రాజా, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగోకా మహాలక్ష్మి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొ ని ఉన్నత విద్యావంతుడై భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల వారికి మహిళలకు హక్కులు కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని నివాళులర్పించారు. జాతి కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రీ ప్రభాకర బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అత్యుత్తమ రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేశారని పేర్కొన్నారు. తద్వారా అస్పృశ్యత సామాజిక అసమానతల నిర్మూలనలకు బాటలు వేశారన్నారు. దేశ అభ్యున్నతికి ఎంతో దోహద పడిందని నివాళులర్పించారు, బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీ యమని కొనియాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అంబేద్కర్ జన్మించిన, విద్యాభ్యాసం చేసిన పాఠశాల, నివాసం, ఇంగ్లాండ్లో ఆయన ఉన్నత విద్యాభ్యాసం వెళ్ళిన నివాసాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ అంటరానితనం అస్పృశ్యత నిర్మూలనే కాకుండా దేశంలో అన్ని వర్గాల వారికి సమగ్రమైన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ దేనని కొనియా డారు, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్చార్జ్ అయినం బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని నిర్మాణం చేశారన్నారు. తద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల వారికి రిజర్వేషన్లతో పాటు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం జగపతి రామయ్య,రామగాని సత్యనారాయణ,మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు గోక మహాలక్ష్మి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, వి ఆర్ వి ఎల్ నారాయణ, కార్యదర్శులు కసిరెడ్డి నాగ దుర్గ, పోతురెడ్డి రాజారావు, తుమరాడ చిన్నా, పాటే నాగేశ్వర రావు,బెనర్జీ, భీమవరపు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మారిశెట్టి నరసింహ మూర్తి యువమోర్చ అధ్యక్షులు కంచెర్ల రాజా, చేకూరి బంగార్రాజు, సన్నిధి లక్ష్మి దుర్గా,కర్రి విజయకుమారి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈతకోట తాతాజీ, బాలకృష్ణ దువ్వా శ్రీను తదితరులు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మురడీలో ఘనంగా అంబేడ్కర్ జయంతి



**అక్షర విజేత రాయదుర్గం :** డి హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో బీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ 135 వ జయంతి సందర్భంగా మురడి గ్రామ మాజీ సర్పంచ్ గంగప్ప మరియు యువరాజ్ కానిస్టేబుల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి పూలమాలవేసి జరుపుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని యువరాజ్ తెలియజేయడం జరిగింది. సమానత్వం స్వేచ్ఛ సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించి ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ గారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని బసవరాజు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మురడి గ్రామ మాజీ సర్పంచ్ గంగప్ప భీమ్ సేవా సమితి వ్యవస్థాపకులు బసవరాజు హేమంత భీమేష్ పురుషోత్తం సంతోష్ భార్గవ్ ఏసప్ప సురేష్ హనుమంత పరమేశ్వరప్ప కుమార్ స్వామి సింహాద్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకోవాలి



**విజేత,తరిగొప్పుల :** గర్భిణులు, బాలింతలు, కిషోర బాలబాలికలు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ కుర్రె మల్లయ్య అన్నారు. మండలంలోని బొంత గట్టునాగారం అంగన్వాడీ కేంద్రంలో మహిళ సంఘాల సభ్యులతో కలిసి మంగళవారం పోషణ మాసం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులతో ర్యాలి, ప్రతిజ్ఞ, చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కుర్రె మల్లయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ మరియు ప్యాకేజీ ఆహారాల వినియోగాన్ని తగ్గించాలని చెప్పడం జరిగింది .సమతుల్య ఆహారం అందించడం ద్వారా పిల్లల శారిరక మరియు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు.ఉపసర్పంచ్ సుంకరి కర్ణాకర్, వివో అధ్యక్షురాలు జాటోత్ శాంతమ్మ. ఐకేపీ సీసీ రామచంద్రం. సీఏ నాగరాజు, ఆంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ,సహాయకురాలు నర్సమ్మ ,మహిళలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితమే ఆదర్శం: తహసిల్దార్ ఎస్.నవీన్ కుమార్



**విజేత,కోహెడ :** తహసిల్దార్ ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోహెడ తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల గిర్ధవార్ బి. ఎల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎం. పూర్ణ చందర్, మరియు కంప్యూటర్ ఆపరేటర్ బాలకృష్ణ, మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు...



**విజేత మామడ:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, నాయకులు, ప్రజలు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం కోసం ఆయన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# ఏనుగు లింగారెడ్డి మరణంతో మామడలో విషాదఛాయలు...



**విజేత మామడ:** నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్,మామడ మండల మాజీ వైస్ ఎంపీపీ న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన ఏనుగు లింగారెడ్డి (62) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. గత కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరిగి కోలుకున్న తర్వాత మరల అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతున్న సమయంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. మంచి నాయకున్ని కోల్పోవడంతో గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల, నియోజకవర్గ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

# రాజ్యాంగం స్ఫూర్తితోనే అందరికీ అభివృద్ధి ఫలాలు



అంబేద్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే భారతదేశంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాజ్యంగంలో ఆలిండియా సర్వీసెస్ గురించి పొందుపర్చిన ఆర్టికల్ 311 ద్వారానే తాను ఐ.ఏ.ఎస్ కాగలిగానని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వర్గాల వారు అభ్యున్నతి సాధించాలని అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని చదువుల్లో రాణించాలని, తద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యార్జన దిశగా ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని అన్నారు. వసతి గృహాలు, గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ప్రతి ఏటా సుమారు రూ. లక్షా ఎనిమిది వేల చొప్పున నిధులను ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని మార్గ నిర్దేశం చేశారు. నిజామాబాద్ నగరంలో అంబేద్కర్, పూలే వంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటు విషయంలో అందరితో చర్చించి జిల్లా యంత్రాంగం సముచిత నిర్ణయం తీసుకుంటుందని వెల్లడిస్తూ, అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. నగర మేయర్ కే.ఉమారాణి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, అంబేద్కర్ అందరి వాడు అని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ లు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీటీసీ దుర్గా ప్రమీల, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి రాజ గంగారాం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు





**విజేత, పాపన్నపేట :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మండల కేంద్రమైన పాపన్నపేట తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహదాతగా మైనంపల్లి హన్మంతరావు వ్యవహరించి, ఆయన చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారీ బైక్ ర్యాలీతో మైనంపల్లి హనుమంతరావు అంబేద్కర్ స్టాచ్యూ ప్రాంగణానికి చేరుకొని మొదటగా జెండాను ఎగరవేసి, ప్రతిజ్ఞ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, జ్ఞానానికి ప్రతీకగా మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నిలుస్తుందని కొనియాడారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించి, రాజ్యాంగ పరిషత్ డ్రాపింగ్ కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. అంబేద్కర్ మార్గదర్శనంలో ఆశయ సాధనలో అందరూ ముందుకు సాగాలని హనుమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి, మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిట్టూరి నిటలాక్షప్ప, గౌస్, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీధర్, వెంకటేశం,బంజ శ్రీశైలం, దండెం సుశీల, ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్, మూశెట్టి కిష్టయ్య, దోసని సంగమేశ్వర్, ఎండి కలీం, చోటు, సుంకరి ఆంజనేయులు, యువజన నాయకులు నీరడి ప్రదీప్ కుమార్, కుంటిగారి శివ, ప్రశాంత్, బాబు, శ్రీను, సామిల్, ప్రవీణ్, మహేందర్, వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు, దళిత నేతలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ . జీవితం విద్యార్థులకు నేటి తరానికి స్ఫూర్తి దాయకం

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు & అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత మంగళపల్లి శ్రీనివాస్,మొగుళ్ళపల్లి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బండారి అశోక్



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ ఎం సురేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశ ప్రజల జీవితాల్లో వెలుగు నింపి దేశ చరిత్రను తిరగరాసిన మహోన్నత వ్యక్తి సంఘసంస్కర్త అంటరాని తనం అస్పృశ్యత కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అనిఅన్నారు. అణగారిన వర్గాలలో సాంఘిక రాజకీయ నిత్య సమరశిలి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని ఆ మహనీయుని ఆశయాలు కొనసాగిచుట్టకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. దేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తప్పించిన మహనేత అన్నారు. ఆ మహనీయులు విద్యార్థి దశనుంచే అవమానాలను కష్టాలను ఎదుర్కొనే ఉన్నత చదువులు చదివి భావితరాలకు గ్రామ గ్రామన ప్రజలు అంబేద్కర్ గారి ఆశయాలు సిద్ధాంతాలు భావజాలాన్ని ముందుకు తీసుకుపోవాలని ,భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని అంబేద్కర్ దేశానికి ప్రజలకు ఆ మహనీయుడు చేసిన సేవలు కొనియాడారు వారి జీవితాన్ని విద్యార్థులు నేటితరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల విజయ- రవీందర్ చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ మాజీ సంపెల్లి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మోరే రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, దళిత రత్న దబ్బేటి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మంద సాంబయ్య, హర్షం అశోక్, ఎంపీ ఓ చంద్ర బోస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజీ సర్పంచ్ ధర్మారావు, బండారి ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి రాజు, బండారి రామస్వామి బండారి విజయ్ కుమార్, బండారి రవీందర్,,మండల నాయకులు మండల అధికారులు అంబేద్కర్ యువజన సంఘం, గుడిమల్ల రమేష్, దొమ్మేటి రవి, హర్ష మహేష్, వార్డు నెంబర్, శనిగరపు శ్రీనివాస్ మాజీ వార్డు నెంబర్, బండారి శంకర్, బండారి కుమార్ ( ధోని) బండారి సదా రాజు, బండారి సదయ్య, బండారి, సామి సార్, శనిగరపు రవికుమార్, బండారి రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**విజేత:పెద్ద శంకరంపేట్ :** పెద్దశంకరంపేట్ మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డి ఆర్ డి ఏ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఏడాది ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకం: క్వింటాలుకు రూ. 2389/- సాధారణ రకం: క్వింటాలుకు రూ. 2369/- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తూకంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం నిబంధనల ప్రకారం ధాన్యాన్ని శుభ్రం చేసుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్అధ్యక్షులు,మధుసూధన్ ,నారా గౌడ్, సంగమేశ్వర సెట్,రాజేందర్ గౌడ్,దేవేందర్, హరి ప్రసాద్ రెడ్డి,పెరుమాళ్ గౌడ్,ప్రవీణ్ సంతోషి,ఆకుల శ్రీనివాస్,రవి నాయక్, సర్పంచ్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఐకేపీ అధికారులు, మండల స్థాయి నాయకులు మరియు గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకల్లోజిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , కలెక్టర్ రాహుల్ శర్మ , ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ శ్రీ అయిత ప్రకాశ్ రెడ్డి గార్లతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు మార్గదర్శకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,విద్య మరియు సామాజిక చైతన్యం ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనమునకు మంజూరి ఇచ్చామని, అంబేద్కర్ జంక్షన్ను అభివృద్ధి చేస్తామని, కోర్టు భవనమును మంజూరి ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు , జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ , అడిషనల్ ఎస్పీ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బట్టు కర్ణాకర్ , స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో స్థానిక వాణినికేతన్ హైస్కూల్లో ఆవరణలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తూముకుంట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక,కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తూముకుంట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 21 తేదీ న మంగళ వారం సాయంత్రం 5 గంటలకు గంగాధర క్షేత్రం ప్రక్కన ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్,ఎగుర్ల శ్రీనివాస్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి,కోశాధికారి నార్ల రామ్ కిషన్,అనంతారం గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం,హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు,వీరారెడ్డి, బొల్లం ధనుంజయ్,రామ్ సేటు, కునబోయిన బాలరాజు, పర్స అయిలయ్య, అక్కెం నాగరాజు,బత్తిని స్వామి,పందుగ వెంకటి,అన్నాడి నవీన్ రెడ్డి,సార శశికాంత్,సింగరి శ్రీనివాస్,నారెడ్డి కిషోర్,నార్ల దినేష్,మొగిల్లా బాబు,కుమ్మరివేణి సత్యనారాయణ, సింగరి, శ్రీనివాస్, తిప్పారపు రామకృష్ణ, శిరవేణి అంజి, సార రాజు, కోమిటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సార శంకర్, సిరవేణి నర్సయ్య, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# అన్ని రంగాలలో సమానత్వం పాటించడమే అంబేద్కర్ కి ఘన నివాళి

### టీఎన్ జీఓ జిల్లా

### అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్ని రంగాలలో సమానత్వాన్ని పాటించినప్పుడే ఆ మహానుభావునికి ఘనమైన నివాళులని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, నగరంలోని పులాంగ్ చౌరస్తా లో గల కాంస్య విగ్రహానికి టీఎన్ జీఓ పక్షాన పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఈ మూడు ముఖ్య సూత్రాలే మన దేశ సర్వతోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. టీఎన్జీవో ఆధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా కార్యక్రమాలు చేపడుతూ, ఆ మహానుభావునికి ఆదర్శంగా ఉంటు, బాబాసాహెబ్ వారసులుగా కొనసాగుతూ, వారి ఆశయ సిద్ధికి పాటుపడతామని తెలియజేశారు. ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు బాబాసాహెబ్ జన్మదిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా కార్యాలయం లో బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు నిరంజన్ గౌడ్, స్వామి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# గమ్యం ఆలస్యమైనా పర్వాలేదు కానీ ప్రాణం అనంతం కాకూడదు!"

### నిబంధనలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం:

### సర్పంచ్ వినోద్

**విజేత, ములకలపల్లి :** జగన్నాథపురంలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం భాగంగా గమ్యం చేరుకోవడంకంటే జీవితం ముఖ్యమని, త్వరగా చేరాలన్న ఆతృతలో ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా వాహనాలు నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అవగాహన తోనే ప్రమాదాలు నిలువరించగలం అని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, స్థానిక ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం మంగళవారం జగన్నాథపురం ప్రధాన కూడలిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో మరింత చైతన్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం ఉపసర్పంచ్ జలగం మాధవి వార్డు సభ్యులు పిడియాల వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు సోయం బోడప్పు పిడియాల బుజ్జి కౌలూరి ప్రసాద్ రామాచారి మీడియం నారాయణ కూరం రామకృష్ణ గుంటూరు సాయి ఆటో యూనియన్ నాయకులు షేక్ జమీర్ జానీ కొవ్వాకుల రమణ




పలగాని శ్రీను కనకం సంతోష్ వ్యాపారస్తులు వాసా రాంబాబు కనకం రవి అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు వాహన దారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సాధాశివపేట పట్టణం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా రాష్ట్రకార్యవర్గ సభ్యులు కోవూరుసంగమేశ్వర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ ఆషయాలను అందరూ కొనసాగించాలి. చట్టసభ లో ఎంపీగా గెలవకుండా కుట్రలు చేసి ఓడించి నది కాంగ్రెస్ పార్టీ. ఇకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ తోట చంద్ర శేఖర్, మానిక్రావు, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్రాజ్, కృష్ణా గౌడ్, శివలింగం, శ్రీనివాస్, నర్సింహాగౌడ్, శేఖర్, విక్రమ్ రెడ్డి, సుధాకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు..



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెట్టుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫొటోకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయాలని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, న్యాయం స్వేచ్ఛ కోసం పోరాడిన వ్యక్తి అని సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### జాతీయ రహదారిపై వి.ఐ.డి.ఎస్ ప్రారంభించిన

### డీజీపీ బి.శివధర్ రెడ్డి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి 14 :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, సూచనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని, మనపై ఆధారపడ్డ వారికి కన్నీరు మిగిల్చరాదని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల 44వ జాతీయ రహదారి గల చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నిర్వహించిన వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థ) ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని అన్నారు. వాహనానికి వాహనానికి డిస్టెన్స్ మెయింటేన్ చేయాలని, వాహనం వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ నిబంధనలపై ఇతరులకు కూడా అవగాహన కల్పించే



విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. తదుపరి గ్రామ ప్రజలతో అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించినటువంటి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థకు) సంబంధించినటువంటి ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను ప్రారంభించారు. ఇది మానవ ప్రమేయం లేకుండా ట్రాఫిక్‌ను నిరంతరం పర్యవేక్షించడానికి, ఏఐ విశ్లేషణలతో కూడిన హై-డెఫినిషన్ నిఘా కెమెరాలను ఉపయోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,



అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, నిజామాబాద్ ఇన్ చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి, ఆర్మూర్ ఏసిపి వెంకటరెడ్డి, డిచ్ పల్లి సిఐ కె వినోద్, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్ పెక్టర్ వినోద్, డిచ్ పల్లి ఎస్ఐ ఆరీఫ్, ఇందల్ వాయి ఎస్ఐ జి.సందీప్, ఈ -డార్ మేనేజర్ వర్ష, ప్రాజెక్ట్ మేనేజర్ వంశీధర్, టోల్ ప్లాజా మేనేజర్ వీరబాలు, గ్రామ సర్పంచ్ రఘు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో ...

### అంబేద్కర్ నగర్ యూత్, భగత్ సింగ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ నగర్ యూత్ మరియు భగత్ సింగ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం వల్లే నేడు ప్రతి పౌరుడు స్వేచ్ఛా హక్కులను అనుభవిస్తున్నారని తెలిపారు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే బాబాసాహెబ్ పిలుపును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని, సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడే అంబేద్కర్ కలలుగన్న నవభారత




నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు, మేధావులు, యువకులు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫొటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మానవ హక్కుల గురించి పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు ఆయన సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

# అణగారిన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### చట్ట సభల్లో బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్.

### దొడ్ల వెంకట్, తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమాజంలో ఎన్నో అవమానాలు భరించి చదువు అనే జ్ఞానంతోనే సమాజంలో గుర్తింపుంటుందని భావించి ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అత్యధిక డిగ్రీలు పొందినటువంటి మహనీయుడు ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కొన్ని సందర్భాల్లో విద్య నేర్పిన గురువుల చేతనే ఎన్నో అవమానాలకు గురై, చిన్ననాటి నుంచి ఎంతో బాధపడుతూ సమాజానికి ఏదైనా చేయాలి ఈ అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలి నాకు జరిగే ఈ అవమానాలు ఇక ముందు ఎవ్వరికీ జరగకూడదని భావించి నిరంతర కృషి,పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా సేవలందించిన గొప్పఘనుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమేష్, దొడ్ల మల్లేష్,పరిగి శ్రీనివాస్,పంచాలింగాల రాజు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమంతో బలోపేతం అవుతున్న పేద కుటుంబాలు

### ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**విజేత:పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బలోపేతంగా నిలుస్తున్నాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 93 మందికి చెక్కులు అందజేశారు. అలాగే ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన 24 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం రూ.1 కోటి 11 లక్షల విలువైన చెక్కులను అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో తోడ్పడుతుందని, వైద్య అవసరాల సమయంలో జవీ=ఖీ పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**విజేత: పెద్ద శంకరంపేట్ :** రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య రక్షకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఉత్తలూరు గ్రామంలో వేడుకలు జరిగాయి. యూనియన్ అధ్యక్షుడు వి. ప్రవీణ్, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి అంబేద్కర్ జెండాను ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.

# పల్లె దవాఖానలో ఎక్స్ రే క్యాంప్

**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో ఈ నెల 15,16 తేదీలో నిర్వహించే ఉచిత ఎక్స్ రే క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడి రాజు అన్నారు.దగ్గు,దమ్ము,కఫం,ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్,ఆస్తమా వంటి లక్షణాలు,అలెర్జీలు ఉన్నవారు ఈ ఉచిత ఎక్స్ రే క్యాంప్ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే దీని ద్వారా టీబీ వంటి వ్యాధిని ముందే గుర్తించి సరైన చికిత్స తీసుకోవచ్చని సూచించారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

### మున్సిపల్ ఛైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



**విజేత. రామయంపేట :** అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం: మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య నాగరాజు రామాయంపేట, ఏప్రిల్ 14అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా రామాయంపేట మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు పాల్గొన్నారు. ఈనెల 14 నుండి 21 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, 3వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, 4వ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, 9వ వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్, 11వ వార్డు కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు చిలుక విరాట్, సుధీర్ గౌడ్, నాగేంద్ర, గణేష్, సాయి. ఫైర్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# జగన్నాధపురం లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

## పాల్గొన్న సర్పంచ్ కుంజా వినోద్ గారు



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలలో సర్పంచ్ కుంజా వినోద్ గారు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జగన్నాధపురం మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాజ్యాంగం మారుస్తామన్న ప్రభుత్వాలకు అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు హక్కుతో అధికారం లేకుండా చేశారని అన్నారు జయంతి వేడుకలలో ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ గారు మాట్లాడుతూ చదువు అంటే ఏమిటో తెలియని రోజుల్లో అంబేద్కర్ గారు అనేక ఉన్నత చదువులు చదివి మేధావిగా మన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు గొప్ప సంఘసంస్కర్త అన్నారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ జలగం మాధవి వార్డు సభ్యులు సెక్రటరీ ఇబ్రహీం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బోడప్ప మీడియం నారాయణ రామాచారి కూరం రామకృష్ణ గుంటూరు సాయి పాత్రికేయులు ఈర్ల రామ్మోహన్ గ్రామ పెద్దలు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు..

## విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ... భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఉన్న పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.అంబేద్కర్ గారి "జుంబఝ్వ, ఘాస్త్రఝ్వ, ాతీస్త్రుఅఱఓవ" అనే సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించాలంటే అంబేద్కర్ గారి ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాల సాధనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి ఉందని, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు బండి సునీల్ యాదవ్,జిల్లా కోఆర్డినేటర్ మామిడి శ్రీకాంత్,వెంకటేష్,లక్ష్మణ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా ధ్యేయం



**విజేత,నర్సింహులపేట :** మండల కేంద్రంలో ప్రజల భద్రత మరింత బలోపేతం చేస్తూ అరైవ్, లైవ్, కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున, 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మండల కేంద్రంలో నిత్యం వాహనాల రాకపోకలతో, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తుల భద్రత దృష్ట్యా, సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్సై సురేష్ తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేర నియంత్రణతో పాటు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.ఇతర గ్రామాలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కాస యాకయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,, వార్డు మెంబర్లు దూరు శ్రీ పాల్, కొమిరె ఉపేందర్, శేరి గోపి, మామిడి శెట్టి యాకయ్య, ఎస్.కె నయింపాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు

## పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి



**విజేత రాజేంద్రనగర్ :** 135వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ముంగి జైపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు మార్గదర్శకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,విద్య మరియు సామాజిక చైతన్యం ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద శంకరంపేటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత: పెద్ద శంకరంపేట్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరివాడు అన్నారు.. దేశ స్వాతంత్రం అనంతర కాలంలో ప్రపంచానికి ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించాడని తెలిపారు..బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి నిరంతరం అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో అసూరి మురళీ పతులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

## జెఎస్ఎస్ యూనియన్ ఉమ్మడి వరంగల్జిల్లాల అధ్యక్షులు ఎండి ఆదిల్

## అంబేద్కర్ అందరివాడు, విశ్వ మానవుడు వారి మార్గంలో నడవాలి

**విజేత హన్మకొండ బ్యూరో ఛిఫ్ :**భారత రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ లొ యూనివర్సిటీ ఎక్స్ రోడ్ కాలనీలో జె ఎస్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసులు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా జె ఎస్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆదిల్, జె ఎస్ ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పోశాల బిక్షపతి గౌడ్ పాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**




అసమానతమానతలపై అక్షర యుద్ధం చేసిన మహనీయుడి జయంతి దేశ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలో జరుగుతుందని, పార్టీలకతీతంగా, నాయకులందరూ కొలిచే నాయకుడిగా అంబేద్కర్ విరాజిల్లుతున్నది గుర్తు చేశారు.జె ఎస్ ఎస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోశాల బిక్ష పతి మాట్లాడుతూ... అణగారిన జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆజన్మాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు, జె ఎస్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన అందులో మనకు అనేక హక్కులు కల్పించి, బాధ్యతలు సూచించిన అంబేద్కర్ అందరివాడు,కొందరువాడు అసలే కాదన్నారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర జె ఎస్ ఎస్ యూనియన్ సభ్యులు కె నరేష్, సోరుపాక రాజు, కిరణ్, జిల్లా విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల మండల వ్యాప్తంగా ఘనంగా అంబెద్కర్ జయంతి వేడుకలు



**విజేత,ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వమేధావి భారతరత్న ,భారత రాజ్యాంగ నిర్మాత,మానవ హక్కుల ప్రదాత,బాబాసాహెబ్డా.బి.ఆర్.అంబెద్కర్ 135 వ జయంతి వేడుకలు అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంబెద్కర్ సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రాజేష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామాలలో వాక్ ఫర్ అంబెద్కర్, వాక్ ఫర్ ఈక్వాలిటీ అనే అంశంతో ఆయా గ్రామాల్లో అన్నియువజన సంఘాల ప్రతినిధులు ,రాజకీయ పార్టీల ప్రతినిధులు,గ్రామ మహిళలు ,గ్రామ యువత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోటగిరి రామ గౌడ్ జండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ చరిత్ర తెలియనివారు చరిత్ర సృష్టించలేరు అన్న బాబాసాహెబ్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని నేటి సమాజానికి తెలియచేస్తూ డా.బి.ఆర్ అంబెద్కర్ మనల్ని అజ్ఞానపు చీకటి నుండి విజ్ఞానపు దారులకు మళ్లించి అందరికి విద్యను అందించి భారత రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించి సమాజంలో స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రాతత్వం కల్పించి వ్యక్తిగత జీవితాన్ని త్యజించి వారి ప్రాణాలను తృణపాయంగావించి అనునిత్యం ఎన్నో అవమానాలు అపహస్యలు ఎదుర్కొని కులాల వివక్షతో కూలిపోయిన దేశాన్ని ప్రక్షాళన చేసి సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయులు బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబెద్కర్ అని అన్నారు.భారత దేశ స్వతంత్ర ఉద్యమకారుడుగా, ప్రముఖ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా, అధ్యపకుడిగా,జర్నలిస్ట్ గా, సంఘ సంస్కర్తగా,రాజకీయ నేత గా పీడిత, తాడిత ప్రజలకోసం ,మహిళ ల కోసం,అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడు అంబెద్కర్ అని ఒక పక్క తనకు పుట్టిన పిల్లలు ఒక్కొకరుగా పిట్టల్లా రాలి చనిపోతుంటే ,తన భార్య ఆరోగ్యం క్షిణించి చనిపోయిన తన బాధను దిగ మింగుకొని దేశంలోని కోట్లాది పిల్లలకు స్వేచ్ఛను ,హక్కులను ప్రసాదించిన గొప్ప మానవతా మూర్తి బాబాసాహెబ్ అంబెద్కర్ అను కొనియాడారు. ప్రపంచంలో అత్యున్నత చదువులు 32 డిగ్రీలు చదివారనీ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం మన భారత దేశ రాజ్యాంగం, ఈ రాజ్యాంగం రాసి రాజ్యాంగ నిర్మాత గా దేశ ప్రజలకు ఓటు వేసే హక్కు,జీవించే హక్కు,చదువుకునే హక్కు, కార్మికులకు,కర్షకులకు,గర్భిణులకు సబ్బండ వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం హక్కులు కల్పించిన మహనీయులు బాబాసాహెబ్ అంబెద్కర్ అని అన్నారు.కాబట్టి రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్న ఉద్యోగులు విద్యావంతులు ,రాజకీయనాయకులు అందరూ కూడా ఆ మహనీయుని యొక్క ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ముందుకు తీసుకువెళ్లి ఆ మహనీయులు కలలు కన్న సమసమాజ స్థాపనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తూ వారూ దేశానికి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల అంబెద్కర్ యువజన సంఘం సభ్యులు, మహిళలు,అన్నీ గ్రామల యువత తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఆశల నుంచి ఆవేదనకు రైతులు

**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలో మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఆశలు రేపినప్పటికీ, ప్రస్తుతం రైతులకు ఆవేదనగా మారింది. ప్రభుత్వం కనీస మద్దతు ధరను రూ.2400గా ప్రకటించినా, ఆ ధరకు పంట అమ్ముకునే పరిస్థితి రైతులకు కనిపించడం లేదు. కేంద్రం ప్రారంభమై దాదాపు 15 రోజులు గడిచినా కొనుగోళ్లు సరిగా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటి వరకు కేవలం రెండు లారీలు మాత్రమే కొనుగోలు చేయగా, మరో 7--8 లారీల మొక్కజొన్న కేంద్రం వద్దే పేరుకుపోయి ఉంది. అధికారులు సమయానికి రాకపోవడంతో రైతులు రోజూ ఎండలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. "పంటను తీసుకొచ్చాం, కానీ కొనేవారు కనిపించడం లేదు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండగా, అకాల వర్షాల ముప్పు కూడా రైతులను భయాందోళనకు గురిచేస్తోంది. ఎండలో ఎండిపోతే నాణ్యత కోల్పోతుందని, వర్షం పడితే మొత్తం పంట నష్టపోతుందని వారు వేదన వ్యక్తం చేస్తున్నారు. "కళ్లముందే మా కష్టం చెదిరిపోతుందేమో" అన్న ఆందోళన ప్రతి రైతు మనసును కలిచివేస్తోంది. కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. త్రాగునీరు, నీడ వంటి సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మేము పంటను కాపాడుకోవాలా? లేక మా ఆరోగ్యం చూసుకోవాలా?" అని ఒక మహిళా రైతు ప్రశ్నించారు. ప్రారంభ సమయంలో ప్రజాప్రతినిధులు "ఎన్ని క్వింటాలైనా కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చినా, ఆ హామీ అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. "బయటి వ్యాపారులకు అమ్మంటే ఇప్పటికి డబ్బు వచ్చేది... ప్రభుత్వాన్ని నమ్మి ఇక్కడ ఇబ్బందులు పడుతున్నాం" అని రైతులు వాపోతున్నారు. "రైతే రాజు" అని చెప్పే నాయకులు ఇప్పుడు తమ సమస్యలు వినడానికి కూడా రాకపోవడం రైతులను మరింత బాధకు గురిచేస్తోంది. "మాటల్లో మాత్రమే రైతు రాజు, కానీ మా కష్టం చూసేందుకు ఒక్కరూ రావడం లేదు" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజులు గడుస్తున్న కొద్దీ రైతుల ఆందోళన పెరుగుతోంది. పెట్టుబడులు తిరిగి వస్తాయా అన్న అనుమానం, పంట కాపాడుకుందామా అన్న భయం కలిసి రైతులను మానసికంగా కుంగదీస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు



# అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా మోదీ పాలన తడుక వినయ్ గౌడ్



**విజేత, నల్లబెల్లి :** భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ పాలన సాగుతోందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో దేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించాలన్న బాబాసాహెబ్ సంకల్పాన్ని మోదీ ప్రభుత్వం నెరవేర్చేందుకు కృషి చేస్తోందన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదంతో సామాజిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే అంబేద్కర్‌కు నిజమైన నివాళులని పేర్కొన్నారు.అలాగే డాక్టర్ అంబేద్కర్‌కు భారతరత్న పురస్కారం అందజేయడం ద్వారా దేశానికి ఆయన చేసిన సేవలను గౌరవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, కార్యదర్శులు ఓదెల అశోక్, పున్నం కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లే పర్వతాలు, ఎస్సీ మోర్చా నాయకులు జన్ను మధు, యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, ఓబీసీ మోర్చా నాయకులు ములుక రాజేష్, బూత్ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్, కొనకటి సుధాకర్, బల్ల రాజు, ఈర్ల రవి, మార్తా రవీందర్, దొమ్మటి బచ్చులు తదితరులు పాల్గొన్నారు


# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

## జెఎస్ఎస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆదిల్

## అంబేద్కర్ అందరివాడు, విశ్వ మానవుడు వారి మార్గంలో నడవాలి

**విజేత హన్మకొండ బ్యూరో ఛిఫ్ :** భారత రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ లొ యూనివర్సిటీ ఎక్స్ రోడ్ కాలనీలో జె ఎస్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసులు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా జె ఎస్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆదిల్, జె ఎస్ ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పోశాల బిక్షపతి గౌడ్ పాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

అసమానతమానతలపై అక్షర యుద్ధం చేసిన మహనీయుడి జయంతి దేశ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలో జరుగుతుందని, పార్టీలకతీతంగా, నాయకులందరూ కొలిచే నాయకుడిగా అంబేద్కర్ విరాజిల్లుతున్నది గుర్తు చేశారు.జె ఎస్ ఎస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోశాల బిక్ష పతి మాట్లాడుతూ... అణగారిన జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆజన్మాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు, జె ఎస్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన అందులో మనకు అనేక హక్కులు కల్పించి, బాధ్యతలు సూచించిన అంబేద్కర్ అందరివాడు,కొందరువాడు అసలే కాదన్నారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర జె ఎస్ ఎస్ యూనియన్ సభ్యులు కె నరేష్,





సోరుపాక రాజు, కిరణ్, జిల్లా విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక యువరైతు ఆత్మహత్య





**విజేత ,మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమేయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు పొన్న సాయి బాబా (33) అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు, సాయి బాబా గత కొంతకాలంగా సాగులో నష్టాలు చవిచూస్తూ, అప్పుల బారిన పడ్డాడు. పంటలు సరిగా రాకపోవడం, పెట్టుబడులు పెరగడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అప్పుదారుల ఒత్తిడి మరింత పెరగడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రైతు మృతి పట్ల గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మృతునికి భార్య ఇద్దరూ పిల్లలు ఉన్నారు,బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు..

## అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ చాట్ల విజయ -రవీందర్



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అంబేద్కర్ అని ఆయన అడుగుజాడలో మనమందరం నడవాలని సమాజంలో బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో కమిటీ చైర్మన్ నిమ్మల భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



విజేత: మొగుళ్లపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలే విగ్రహాల కమిటీ చైర్మన్ నిమ్మల భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గ్రామ సర్పంచ్ నల్లా అరుణ లింగారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచంలోనె గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించి సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాలలో అందరు సమానంగా ఉండాలని మన దేశంలో కుల మతాలకు అతీతంగా అందరు సమానంగా ఉండాలని రాజ్యాంగాన్ని పొందపరచి మనకు అందించారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వంగ కుమల కుమార్, వార్డు సభ్యులు కల్లెపల్లి శ్యామల మహేందర్, గోని అరుణ సంజీవులు అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేఘనాదం,విగ్రహాల కమిటీ ప్రధాన కార్యదర్శి దొడ్ల సురేష్, విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కల్లేపల్లి ప్రభాకర్ ముఖ్య సలహాదారులు రాజిరెడ్డి, నిమ్మల బిక్షపతి, , కల్లేపల్లి సమ్మయ్య,బొచ్చు,నరసయ్య,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లెపెల్లి సుధాకర్ కాపు సంఘం గ్రామ అధ్యక్షులు నల్ల బుచ్చిరెడ్డి, అంబేద్కర్ నాయకులు కల్లపెల్లి రాజేందర్, నిమ్మల రాజు, కల్లపల్లి విష్ణు,నిమ్మల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



విజేత. దేవరకొండ : దేవరకొండ న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన మండల న్యాయ సేవాధికారం సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నేమ్మి కంటి గౌరీ శంకర్, కార్యదర్శి వనం జగదీశ్వర్ పాల్గొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన ద్వారా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ భారతదేశంలో ఒక జాతీయ స్థాయి పౌర కార్యక్రమంగా, సమానత్వం, రాజ్యాంగ హక్కులు అందరికీ విద్య కోసం వాదించిన ప్రముఖ సంఘ సంస్కర్త న్యాయవేత్త అయిన డాక్టర్ భీమరావు రామ్జీ అంబేద్కర్ జన్మదినం స్మరించుకుంటుంది ముఖ్యంగా ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం కుల వివక్ష నిర్మూలనపై ఆలోచనలను ప్రోత్సహిస్తుంది భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన అపారమైన పాత్రకు, అలాగే మహిళల హక్కులు కార్మిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషికి డాక్టర్ అంబేద్కర్ గౌరవించబడ్డారు. మీ ఆశయ సాధనలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నిలువాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈనాటి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వస్కూల శ్రీనివాసులు, చెనగాని అశోక్, ఇడం రవికుమార్, ఉప్పల రమేష్, ఎండి రియాజుద్దీన్, సభావత్ శ్రీకాంత్, యాదయ్య, శంకర్, బోలె సాయి, నక్క వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, బొడ్డు ఆంజనేయులు, శ్రీరామ్, సురేష్, రమేష్, షణ్ముఖ, బిక్షపతి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## హెచ్ఆర్సీఐ ఆధ్వర్యంలో ఘనంగా సత్తుపల్లి లో అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ నగర్ లో మిన్నంటిన సంబరం.



విజేత,సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గదర్శకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెరిపే సురేష్ సౌత్ ఇండియా జాయింట్ కన్వీనర్, షేక్ ఖాజామొహిద్దీన్ తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ సెక్రటరీ, గ్రిద్దలూరు నాగేశ్వరరావు ఏపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఉగ్రపల్లి శివరాం తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, చక్రాల కోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ



విజేత మరిపెడ : మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వీరభద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన సూచించారు. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై వీరభద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుమతి, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త రమేష్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగన్న, గ్రామ అంబేద్కర్ యూత్ యువకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపోలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



విజేత,సత్తుపల్లి : సత్తుపల్లి డిపోలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిపో మేనేజర్, ప్రపంచ మేధావి మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని కేక్ కట్ చేసి జయంతి వేడుకలను మరింత ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్. సాహితి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు పద్మావతి, సైదిరెడ్డి, కల్లేపల్లి సర్వేశ్వరరావు, పి. రాఘవులు, ముత్తయ్య, బాలస్వామి, వెంకటయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## సెలూన్ షాప్ నుంచి సినీరంగానికి భాస్కర్‌కు “జులుం”లో గోల్డెన్ ఛాన్స్



విజేత నల్లబెల్లి : మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన తంగేళ్ల భాస్కర్‌కు “జులుం” సినిమాలో పాటల రచయితగా అరుదైన అవకాశం దక్కింది. వరంగల్ వాసి నజీర్ సార్ నిర్మించి, దర్శకత్వం వహించిన ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. చిన్ననాటి నుంచే ప్రజానాట్యమండలలో చురుకుగా పాల్గొన్న భాస్కర్‌కు కవితలు, పాటలు రాయడం పట్ల ప్రత్యేక ఆసక్తి ఉంది. ముఖ్యంగా ప్రేమ కవితలు, సమాజంలో జరిగే ఘటనలపై స్పందించే రచనలు ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. వృత్తిరీత్యా నాయి బ్రాహ్మణంగా సెలూన్ షాపు నిర్వహిస్తున్న భాస్కర్ తన ప్రతిభతో సినీ రంగంలో అడుగుపెట్టడం విశేషం. జులుం సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిసి అక్కడికి వెళ్లిన భాస్కర్, దర్శకుడు నజీర్ సార్‌ను కలిసి అవకాశం కోరగా, ఆయన ప్రతిభను గుర్తించి సినిమాలో మూడు పాటలు రాయడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, నజీర్ సార్ ఎంతో మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, అందరినీ ఆప్యాయంగా కలుపుకొని వెళ్లే నాయకత్వ గుణం ఆయనలో ఉందని తెలిపారు. తాను రాసిన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేసిన భాస్కర్, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశిస్తూ నజీర్ సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే ప్రజా పాలన లక్ష్యం..

### హనుమకొండలో ఘనంగా "విజ్ఞాన జ్యోతి యాత్ర"

### సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ : భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ నగరంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక “విజ్ఞాన జ్యోతి బైక్ యాత్ర” అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేయూసీ (కె యూ సి ) జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ యాత్ర, అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. దారిపొడవునా కార్యకర్తలు, మేధావులు, విద్యార్థులు జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

## సత్తుపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు





విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన ఆయన అనుచరులు బస్ స్టాండ్ సెంటర్‌లోని కాంస్య విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదని, దేశానికి మార్గదర్శకుడైన మహానేత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో తన హయాంలో రూ.37 లక్షల వ్యయంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్క్యూక్ మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం

### ఇసకంటి లింగం జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

### ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండల కేంద్రం లో ఇసకంటి లింగం జ్ఞాపకార్థం చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్ పాల్గొని చలివేంద్రంను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందియమని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిషోర్ రెడ్డి, నాగరాజు జెపాల్ రెడ్డి, బాలకృష్ణ, నరేష్, నాని నరేష్ రెడ్డి, సురేష్, నర్సింలు వెంకటేష్, బాబు, హరి శంకర్, రవి శీను బాబు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ సర్కిల్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





అక్షర విజేత, దుండిగల్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని మహేశ్వరం,గాగిల్లాపూర్, చర్చి గాగిల్లాపూర్ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు కుంటి నాగరాజు, కోర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్, నాయకులు ఊట్ల శ్రీహరి, నీరుడి గణేష్, ఊట్ల లక్ష్మీనారాయణ, జీతయ్య, నర్సింగ్ రావు, కృష్ణ, శంకర్, సాయిలు, బాలయ్య రమేష్, ఆకుల అశోక్, బాలక్రిష్ణ, రాజు, గాగిల్లాపూర్‌కు చెందిన మోరా అశోక్, గోపాల్ రెడ్డి, చెల్కల శివ, జగన్, బొట్ల నరసింహ, చెవిటి నర్సింగ్ రావు, ప్రవీణ్ నాయక్, బిక్షపతి, లక్ష్మణ్, దశరథ్, జ్ఞానేశ్వర్ తదితరులు, స్థానికులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉన్న మీసేవలకు ఉపాధి లేక ఏడుస్తుంటే కొత్త మీసేవకు శ్రీకారం



విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా మహ్మద్ నగర్ పరిధి మీసేవ నిర్వాహకులు ఆవేదన చెందారు. ఉమ్మడి గ్రామ పంచాయతీలో రెండు మీసేవలు ఏర్పాటు చేసి అప్పుడే నిబంధనలను అతిక్రమించారని మళ్ళీ అదే విధానాన్ని పునరావృతం చేయడం ఏమిటో తమకు తెలియడం లేదని వాపోయారు .ఉపాధి కోసం ఏర్పాటు చేసిన మీసేవకు ఉపాధి కల్పించాల్సింది పోయి మరో కొత్త మీసేవ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. తాము పరస్పరం ఒకరితో ఒకరు సమ్మతితో ఉన్నామని మహ్మద్ నగర్ పరిధిలో ఉన్న తమ మీసేవలను క్రమబద్ధీకరించి మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని ఇక్కడి నిర్వాహకులు కోరుతున్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు





విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు తుంకి పల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తుంకి పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రాములు మండల కాంగ్రెస్ నాయ కులు చింతకింది కాశయ్య, మల్లయ్య శివరాజ్, మల్లయ్య గారి ఆకాష్, మోతే రామాగౌడ్, దుబ్బ సాయా గౌడ్, భాస్కర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, తోటరాజు తదితరులు ఉన్నారు.

## శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు!!




విజేత, శివంపేట : శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా 135వ జయంతి వేడుకలు జరిగాయి. వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందులో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ అయినా శివంపేటలో స్థానిక గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామ కార్యదర్శి రమాదేవి మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరివాడు అని అన్నారు. దేశ స్వాతంత్రం అనంతర కాలంలో ప్రపంచానికి ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించాడని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత మరిపెడ :** మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ బాబు, వడ్లకొండ వెంకన్న, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అదనపు డి.ఎం.ఈ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. కృష్ణ మోహన్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. వి. నాగమోహన్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, అడ్మిన్ సూపరింటెండెంట్ పెదోళ్ల నాగరాజు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు దేశానికి అంబేద్కర్ చేసిన అమూల్యమైన సేవలకు భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన పోషించిన పాత్రకు గాను బి. ఆర్. అంబేద్కర్ ను స్మరించుకున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల పరిపాలనా సిబ్బంది, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది ఈ వేడుకలలో చురుకుగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణల ఆదర్శాలను చాటింది.

# సర్పంచ్ కుంజా వినోద్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ కుంజా వినోద్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యాలయం మరియు బ్యాంకుల వద్దకు వచ్చే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండటం కోసం మినరల్ వాటర్ ను చలివేంద్రం ద్వారా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి వార్డు సభ్యులు సెక్రటరీ ఇబ్రహీం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు మద్యం సేవించి డ్రైవింగ్‌కు చెక్, హెల్మెట్ తప్పనిసరి అంటూ పోలీసులు



**విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, సర్టిఫికెట్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులకు పోలీసులు గట్టిగా సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నలుగురితో ప్రయాణించడం, వేగంగా నడపడం వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని కోరారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చలానాలు విధించినట్లు సమాచారం. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ పి ప్రభు, జీ. శిల్పా మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని విధులు నిర్వహించారు.

# డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని మోర్ఖండి గ్రామ పంచాయతీ లోభారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ యొక్క 135వ జయంతి కార్యక్రమాన్ని, ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తొడసం నాందేవ్ మాట్లాడుతూ, నేడు నేను ఈ పదవిలో ఉన్నాను. అంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ప్రధాన కారణం అని అన్నారు. ఓటు హక్కు వల్లనే ఎన్నికలు జరిగి, నేడు నాకు ఈ పదవి వరించింది. ఆయనకి రుణపడి ఉంటాను. ఆయన మార్గంలో నడుస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ కానిందే సుదర్శన్ మాట్లాడుతూ , బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి దొరికిన వజ్రం, అనిముత్యము అని కొనియాడారు. ఆయన వల్ల సర్వ మానవులు ఈరోజు ప్రశాంతంగా దేశంలో ఉన్నారని తెలిపారు. భారతదేశంలో మాత్రం శాంతియుతంగా ఉందని దానికి కారణం బాబా సాహెబ్ రాసిన రాజ్యాంగం అని, ఆ రాజ్యాంగం నేడు అమలులో ఉండటమే ప్రధాన కారణమని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ తొడసం నాందేవ్, ఉప సర్పంచ్ కనిందే సుదర్శన్, గ్రామ అధ్యక్షులు కనిందే లక్ష్మణ్, ప్రహ్లాద్ ,మారుతి, రాజు,దేవీదాస్,గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం, సమాన హక్కులు సాధించడమే అంబేద్కర్ కల..!

## ఆ కలను సాధించడం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలి

## ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శ భాషబోయిన సంతోష్



**విజేత హన్మకొండ బ్యూరోఛిఫ్ :** భారత రాజ్యాంగ శిల్పి, మహోనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ కలలుగన్న సమాజం అంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యంతో పరిమితం కాకుండా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, విద్యా సమానత్వం నెలకొనే సమగ్ర ప్రజాస్వామ్య వ్యవస్థ అని స్పష్టం చేశారు. ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికంగా నిలిచినవని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం శాశ్వత దిశానిర్దేశమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగం తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నాణ్యత తగ్గడం, ప్రైవేటీకరణ మరియు కార్పొరేటీకరణ పెరుగుదల వల్ల పేద, బడుగు వర్గాలకు విద్య అందని ద్రాక్షలా మారుతోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఈ అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అధిక ఫీజులు, హాస్టల్ సదుపాయాల లోపం వంటి సమస్యలు విద్యార్థులపై భారంగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, దళిత, ఆదివాసీ, పేద వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను కొనసాగించడంలో అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అంబేద్కర్ సూచించిన "ఎడ్యుకేట్, అజిటేట్, ఆర్గనైజ్" అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, గౌరవప్రదమైన జీవన హక్కు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలపై కొనసాగుతున్న అన్యాయాలు, వివక్షత, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు సమిష్టి పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. విద్యార్థి ఉద్యమాలు మరింత బలపడాలని, సమాజంలో సమానత్వం నెలకొనే దిశగా యువత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ సెక్రటరీ బొజ్జ జ్యోతి, జాయింట్ సెక్రటరీ బండి లావణ్య, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వంశీ కుమార్, సునర్కని నవీన్, కొండపర్తి రాకేష్, అబ్రబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ గారి జయంతి

## భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహణ..

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గులాబీ శ్రేణులు

## జై భీమ్, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని పెద్దఎత్తున నినాదాలు





**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచిఫ్ :** హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ గారి సేవలను కొనియాడారు కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్, కో ఆర్డినేటర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాయిముద్దీన్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు ముదిరాజ్, పులి విక్రమ్, వన్నె కోటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు జానకిరాములు, సల్వాజి రవీందర్ రావు, నాయకులు కోంద్ర శంకర్, సౌరం రఘు, శ్యామ్ రెడ్డి, పొదిలి అనిల్, పేరుకారి శ్రీధర్ రావు, సురాసి మహేష్, గౌస్ ఖాన్, రమేష్, సాయి, సంపతి రఘు తదితరులు పాల్గొన్నారు, మంద ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రవీణ్ కుమార్ గారి ప్రధాన అనుచరుడు, స్వేరో సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంద శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమకొండ లోని అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనులకి ఇచ్చిన హామీలు, హామీల అమలు విస్మరించడం పై కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కాంట్రాక్టు పనుల్లో రిజర్వేషన్ అమలు చేయకపోవడాన్ని ప్రశ్నించారు. గురుకులాల్లో పిల్లలకు మెరుగైన విద్య అందడం లేదని, నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రజలకు తెలిపేందుకే ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమం అని తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎం పి డాక్టర్ కడియం కావ్య...





## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు..

## రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**విజేత హన్మకొండ బ్యూరో ఛిఫ్ :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని, ఆయన కల్పించిన హక్కులే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి, కులానికి, మతానికి పరిమితమైన నాయకుడు కాదని, దేశంలోని ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించిన మహనీయుడని తెలిపారు. "అంబేద్కర్ మనకు అండగా ఉన్నందువల్లే ఈ రోజు మనం వెలుగులో జీవిస్తున్నాం" అని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, మహిళలు ఓటు హక్కు వినియోగించుకోవడం, విద్య పొందడం వంటి హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. లేబర్ చట్టాలు, ఎనిమిది గంటల పని విధానం, మహిళలకు ప్రసూతి సెలవులు, హిందూ కోడ్ బిల్ వంటి కీలక సంస్కరణలు తీసుకువచ్చారని వివరించారు. పేదవాడైనా, ధనవంతుడైనా సమానంగా ఒకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపరిచారని చెప్పారు.దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని, మన రాజ్యాంగాన్ని ఇతర దేశాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న మహిళా బిల్లుపై కూడా స్పష్టత లేకపోవడం విచారకరమని, ఒక పార్లమెంట్ సభ్యురాలిగా తనకు కూడా పూర్తి వివరాలు అందలేదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడే విధానాలే అమలులోకి రావాలని, అప్పుడు మాత్రమే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. చదువు ఒక్కటే మనల్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకువస్తుందని, విద్యనే మన జీవితాలను మార్చే శక్తివంతమైన ఆయుధంగా భావించాలని సూచించారు. అలాగే ఓటు హక్కు ద్వారా మనల్ని మనమే పరిపాలించుకునే శక్తిని అంబేద్కర్ ఇచ్చారని గుర్తుచేశారు. దళితులు ఐక్యంగా ఉండి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు







## అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్

**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, రజక సంఘం నాయకులు పసునూటి శంకర్, మైనార్టీ సంఘం నాయకులు ఎండి సైదులు, ప్రొఫెసర్ రత్నం శేఖర్ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు కట్టంగూరు రాం నరసింహారెడ్డి, అయిత ప్రకాష్ రెడ్డిహాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక మహోన్నత దార్శనికుడు, సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, రాజ్యాంగ రూపకల్పన ద్వారా సామాజిక న్యాయం సాధ్యమైందని వివరించారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు. అలాగే వారికి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, విద్య ద్వారానే వ్యక్తి, సమాజం అభివృద్ధి చెందుతుందని, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, కోడెపాక అనిల్ , పసునూటి శంకర్, సైదులు ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రేపక రాజేందర్, మార్కెటింగ్ డైరెక్టర్ కటుకూరు శ్రీనివాస్, అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలకపల్లి రమేష్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు దూడపాక శంకర్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, మేరా యు భరత్ ఆర్గనైజర్ వి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రత్నం రవి, డీఎస్పీ జిల్లా కార్యదర్శి కండ రవి, బీసీ సంఘాల అధ్యక్షుడు మండల పోతర్ల మల్లికార్జున్, మండల అధ్యక్షులు స్వామినాథ, వివిధ సంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తరాలపల్లి లో ఘనంగా రోడ్డు భద్రత ఉత్సవాలు ప్రారంభం



**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్ :** మడికొండ పోలీస్ స్టేషన్ పరధిలో రోడ్డు భద్రత అవశ్యకత గురించి రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజపాలనలో భాగంగా తెలంగాణ పోలీస్ డి జి పి శివధర్ రెడ్డి ఐ పి ఎస్ గారి సూచనల మేరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అర్రైవ్ అలైవ్ ప్రోగ్రామ్ 4 వ విడతలో భాగంగా తరాలపల్లి గ్రామం నందు రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ పుల్యాల కిషన్ ప్రారంభ ప్రసంగం చేస్తు డి జి పి శివధర్ రెడ్డి సి పి వరంగల్ అయినా సన్ ప్రీత్ సింగ్ ఐ పి ఎస్ సూచనల ఆధారంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి ఏ సి పి కాజీపేట్ పింగళి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి రోడ్డు భద్రత గురించి రోడ్డు ప్రమాదాల వలన కలిగే నష్టాల గురించి రోడ్డు ప్రమాదం లో మరణించిన కుటుంబాల భాదలను ఆయన స్వయంగా చూసిన నిజ జీవిత సంఘటనలను పూసగుచ్చినట్టుగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తరాలపల్లి గ్రామానికి చెందిన ముఖ్య వ్యక్తులను రోడ్డు భద్రత నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో స్థానిక కార్పొరేటర్, రిటైర్డ్ ఉద్యోగులు, డాక్టర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పుర ప్రముఖులను నియమించారు. ప్రోగ్రామ్ అనంతరం గ్రామస్థులచేత హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తామని హెల్మెట్ లేని వారిని గ్రామంలోకి రానివ్వమని ప్రమాణం చేయించారు. అనంతరం గ్రామంలో అవగాహనా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం కుమ్మరిగూడెం గ్రామంలో నిర్వహించి తరాలపల్లి కుమ్మరిగూడెం, కుమ్మరిగూడెం మరియు రామ్ పేట్ గ్రామాల గ్రామాల మధ్య రోడ్డుకు అడ్డుగా ఉన్న చెత్త ను తొలగించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ విభాగాలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం

ప్రభుత్వం తరఫున వచ్చే పథకాన్ని అందే విధంగా చూస్తాం

టి డబ్ల్యు జే ఐజెయూ యూనియన్ హామీ



**విజేత చొప్పదండి :** టి డబ్ల్యు జే ఐ జె యు తరఫున శేఖర్ కుటుంబ సభ్యులకు రూ.41 వేలు ఆర్థిక సహాయని జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అందించారుఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ సంబోజి శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టిడబ్ల్యూజే ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు, యూనియన్ సభ్యులతో కలిసి చొప్పదండి పట్టణంలోని శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి యూనియన్ తరఫున రూ.10వేలు, జిల్లా పాత్రికేయుల నుండి సేకరించిన రూ.31వేలు మొత్తం రూ.41వేలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగానికి శేఖర్ సేవలందించి గుండెపోటుతో మరణించడం పత్రికా రంగానికి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శేఖర్ టి డబ్ల్యూజే ఐజేయూ సంఘానికి ఎనలేని సేవ చేశాడని అన్నారు. సంగం మంచి పాత్రికేయుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. శేఖర్ కుటుంబ కడుపు పేదరికంలో ఉండి పరిస్థితులు చాలా దిన స్థితిలో ఉన్నాయని ఆవేదన చెందారు. సంబోజి శేఖర్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని అమలు చేసే విధంగా టిడబ్ల్యూజే ఐజేయూ కృషి చేస్తుందని తెలిపారు. పాత్రికేయులు అందరం అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజే ఐజేయూ కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యాక్షులు గాండ్ల వెంకటేశ్ పాత్రికేయులు బొడిగె వెంకటేష్, కందుల స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో అంబేద్కర్ జయంతి ఘనంగా

డీజే ల తో ఊరేగింపులు, భోజన కార్యక్రమాలతో సందడి



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మనోజ్ ఆధ్వర్యంలో యువత సభ్యులు, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డీజే శబ్దాల మధ్య గ్రామంలో ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ ఊరేగింపులు నిర్వహించగా, గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు,గ్రామ ప్రెసిడెంట్ చిర్రి జగదాంబ అధికారులు, ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమం శాంతియుతంగా, ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం సాయంత్రం గ్రామ ప్రజలందరికీ సాయంత్రం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్నేహభావాన్ని చాటారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పాలని ప్రముఖులు పిలుపునిచ్చారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ,లడ్డులు పంపిణీ





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** మండలంలో ఎర్రవరం హై రోడ్డుపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా హక్కుల న్యాయ పోరాట సంఘ సభ్యులు,జర్నలిస్టులు బాటసారులకు మజ్జిగ,లడ్డూలు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని,అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని,భారత రాజ్యాంగ సృష్టికర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా మజ్జిగ,లడ్డూలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మూర రాజశేఖర్,సాలెం రాజ్,డి.రాజు,రాజ్ కుమార్,నందు శ్రీనివాస్,వీరబాబు,కే.శివ,ఎం. బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా135వ అంబేద్కర్ వ జయంతి వేడుకలు విజేతరామసముద్రం ఘనంగా 135వ అంబేద్కర్ జయంతిని మంగళవారం స్థానిక అంబేద్కర్ నందు నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ లీడర్ భాస్కర్ మాట్లాడుతూచరిత్రతో కూడిన సందేశం

భారతదేశం చరిత్రలో అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహానుభావుడు

డా. బి.ఆర్. అంబేద్కర్ గారు. 1891 ఏప్రిల్ 14న జన్మించారు.

2026లో ఆయన 135వ జయంతి సందర్భంగా మనం కేవలం జ్ఞాపకం చేసుకోవడం కాదు



ఆయన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ఉంది!చరిత్ర బానిసత్వం నుంచి రాజ్యాంగం వరకుఅంబేద్కర్ చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నారుస్కూల్లో నీళ్లు తాగడానికి కూడా అనుమతి లేకుండా అవమానాలుసమాజంలో "అంటరాని" అనే ముద్ర.కానీ...ఆ బాధను బలంగా మార్చుకొనివిదేశాల్లో ఉన్నత విద్య కోలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్భారతదేశానికి తిరిగి వచ్చి అణగారిన వర్గాల కోసం ఉద్యమంచివరకు...భారత రాజ్యాంగాన్ని రూపొందించిసమానత్వానికి బలమైన ఆయుధం ఇచ్చారు!1956లో బౌద్ధమతంలోకి మారి"మన గౌరవం మన చేతుల్లోనే ఉంది" అని చాటిచెప్పారు అంబేద్కర్ జయంతి ఎందుకు ముఖ్యము?ఇది ఒక పుట్టిన రోజు కాదు పోరాటానికి గుర్తు ఇది ఒక వేడుక కాదు చైతన్యానికి ప్రారంభం ఇది ఒక జ్ఞాపకం కాదు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా సూచనలు 135వ జయంతి సందర్భంగా ఈసారి జయంతి చరిత్రను ప్రతిబింబించాలి చరిత్ర నుండి చైతన్యం" కార్యక్రమం ప్రతి స్కూల్, కాలేజీలో అంబేద్కర్ జీవితం బోధన రాజ్యాంగంపై ప్రత్యేక తరగతులు భారీ "జై భీమ్ చైతన్య యాత్ర" గ్రామం నుంచి నగరం వరకు ప్రజా ర్యాలీలు యువతలో చైతన్యం పెంపు అంబేద్కర్ చరిత్రపై భారీ ప్రదర్శన సేవా కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ ఫ్రీ మెడికల్ క్యాంప్స్ సమాజ సేవే నిజమైన నివాళి" అభివృద్ధి పథకాలు SC/ST, దీజ యువతకు ఉద్యోగ అవకాశాలవిద్యా హాస్టల్స్, సెంటర్సట్టిగా సందేశం అంబేద్కర్ మనకు చెప్పింది ఒక్కటే:చదువు పోరాడు ఐక్యమవు 135 సంవత్సరాల తరువాత కూడామన పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉంది కాబట్టి ఈ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ నిర్ణయం తీసుకోవాలి: అన్యాయాన్నిఎదిరిస్తాంసమానత్వం కోసం నిలబడతాంగర్జనతో ముగింపు:జై భీమ్! అంబేద్కర్ ఆలోచనలే మా ఆయుధం! సమానత్వమే మా లక్ష్యం జిల్లా ఇన్చార్జి

# రాజ్యసభ ఎంపి పాక చేతులు మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలి అనే పోస్టర్ ఆవిష్కరణ....

**విజేత,భీమవరం ;** భారత రాజ్యాంగ నిర్మాత సమస్య యొక్క రూపాయి మరియు దాని మూలం అనే పుస్తకం రాసిన రూపాయి రూపకర్త మరియు ఆర్‌బిఐ ఏర్పడుటలో క్రియాశీల పాత్ర పోషించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని భారత్ కరెన్సీ నోట్లపై ముద్రిం చాలని డిమాండ్ చేస్తూ దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ను రాజ్యసభ ఎంపీ పాక సత్య నారాయణ చేతుల మీదుగా ఈరోజు భీమవరం ఎంపీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బోధించు - సమీకరించు - పోరాడు" అనే నినాదంతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ ని ఈ దేశ గమనాన్ని మార్చిన ఒక గొప్ప మేధావి బాబాసా హెబ్ అని అయన జీవితం మనంద రికీ ఒక గొప్ప పాఠం అని అన్నారు.ఎన్నో అవమానాలను, అంటరాని తనాన్ని ఎదుర్కొని విద్యే ఆయు ధంగా చేసుకుని ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగారని, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, తన జ్ఞానాన్ని కేవలం తన ఎదుగుదలకే కాకుండా, సమాజంలోని అణగారిన వర్గాల విముక్తి కోసం ఉప యోగించారన్నారు కుల, మత, ప్రాంత భేదాలు లేని సమానత్వాన్ని మనకు రాజ్యాంగం ద్వారా అందించారని, స్త్రీ పురుష సమానత్వం కోసం'హిందూ కోడ్ బిల్లు' ద్వారా మహిళలకు ఆస్తి హక్కు, విద్యా హక్కు కల్పించడంలో కీలక పాత్రపోషించారన్నారు.అంటరానితనం అనే మహమ్మారిని తుడిచిపెట్ట దానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు.కుల మతాలకు అతీతంగా అందరూ సమానంగా ఎదిగినప్పుడే ఆయన



కలలుగన్న నవ భారతం సాధ్యమవుతుందని తెలిపారు. దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి రాజు మాట్లాడుతూ ఆయన సేవలకు గుర్తింపుగా భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని కేంద్ర ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేయాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలోఅడ్వకేట్ కాపా విజయబాబు బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయ కులు భూసి బెనర్జీ డివిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముసుకూడి రాము జిల్లా ఇన్చార్జి మెరిపే రాజేష్ జిల్లా మహిళా నాయకురాలు కనపాల మేరి భీమ వరం మండల అధ్యక్షులు నార్కిమెల్లి రమేష్ ములపర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు

సమానత్వ సమాజానికి అంబేద్కర్ చూపిన మార్గం

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**విజేత రాజేంద్రనగర్ :** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి ప్రతీక అని చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ కూడలి వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, తదితరులు పాల్గొని ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ బహుముఖ సేవలను స్మరించుకున్నారు. దేశానికి శాశ్వత మార్గదర్శిగా నిలిచిన రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా



ఆయనను కొనియాడారు.బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం నిరంతరం పోరాడుతూ,విద్యను ఆయుధంగా చూపించిన దూరదృష్టి గల నాయకుడిగా గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ కేవలం న్యాయవేత్తగానే కాకుండా ఆర్థికవేత్తగా,సామాజిక సంస్కర్తగా, దూరదృష్టి కలిగిన చింతనశీలిగా దేశ అభివృద్ధికి పునాది వేశారు. కార్మిక హక్కులు,మహిళల సాధికారత, సమాన అవకాశాలు వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి దేశ ప్రగతికి కీలకంగా నిలిచింది. అయన చూపిన మార్గం అనుసరిస్తూ సమానత్వం, సోదరభావం, న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టినప్పుడే సమగ్ర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా నాయకుల అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి: సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముందుగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జేవీఆర్ ఓసిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ, జేవిఆర్ సిహెచ్‌పీలో కె. సోమశేఖరరావు, జేవిఆర్ డిస్పెన్సరీలో డాక్టర్ బి. నరసింహారావు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అందరూ కలిసి జీఎం కార్యాలయంలో జరిగిన ప్రధాన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలైన రేజర్ల, సత్తుపల్లి, కిష్టారం, ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు జీఎం చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జీఎంఓ అధికారులు, సీఎంఓఏఐ ప్రతినిధులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.

## బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన అంబేడ్కర్

మార్కెట్ చైర్మన్ నర్రా వాసులి





**విజేత మైలవరం విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్, గొల్లపూడి నల్ల గుంట,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మార్కెట్ చైర్మన్ నారా వాసు నివాళులు అర్పించారు. నల్ల గుంట గ్రామం తెదేపా పార్టీ సభ్యులు సోంపక మణికుమార్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్రా వాసు, మాట్లాడుతూ, న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. అంబేద్కర్ బడుగుబలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషిచేశారన్నారు. ఎలాం టి అవకాశాలు లేని సమయంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. నిమ్న జాతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడి, వారికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యతో చైతన్యాన్ని, సాధికారతను సాధిస్తారని ఆయన నినదించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చి, నేడు అణగారిన వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు అంబేద్కర్ తన మేధస్సుతో మదించి సమకూర్చినవేనని మార్కెట్ చైర్మన్ నర్రా వాసు స్పష్టం చేశారు.

## సత్తుపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్‌పై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ఎఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణం మరియు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, కార్యకర్తలు, ప్రజలు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.

# కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ బొమ్మను ముద్రించాలి....

## అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు....





**విజేత,భీమవరం :** కరెన్సీ నోట్లపై డా బిఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ పౌండర్ కోనా జోసెప్ అన్నారు. బిఆర్ అంబేద్కరు 135వ జయంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి కమిటి సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జోసెప్ మాట్లాడుతూ సామాజిక పోరాటం,అణగారిన వర్గాల ఆశాకిరణం బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందా మని, దేశానికి అంబేద్కర్ సేవలు నిరుపమానమన్నారు. జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, గౌరవాధ్యక్షులు కేసి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి లోని రోగులకు రొట్టెలు, డ్రింక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బుంగ అదాం, ఆధార్ రాజు, శేఖర్, పీఎం దాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం అవసరం....

## అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....





**విజేత,భీమవరం :** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగితే 100, 101, 108, 104 నెంబర్లకు తెలియజేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అగ్ని మాపక కేంద్ర కార్యాలయంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్రమత్తతతోనే అగ్ని ప్ర మాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. అగ్నిమాపక శాఖాధికారులు బి శ్రీనివాసరావు, కె శ్రీనివాస రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కొప్పినిడి శ్రీనివాస్, మాగాపు ప్రసాద్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, శేఖర్, ట్రాఫిక్ ఎస్సై కోనేటి రావు, అగ్నిమాపక శాఖాధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ ..

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అంజిబాబు...




**విజేత,భీమవరం;** భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు)అన్నారు.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భీమవరం అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అంజిబాబు పూలమా లలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా ఒక గొప్ప సంఘ సంస్కర్తగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ నిలిచిపోయారని, ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అని అన్నారు. కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏ వీరయ్య, కారుమూరి సత్యనారాయణ మూర్తి, యలమంచిలి శ్రీనివాస్, కాపా అమర్ బాబు, పి అమూల్య రావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు..

# నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల్ కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి అంబేద్కర్ ఆశయాలను నిజం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని అంబేద్కర్ జీవిత విధానాన్ని అందరికీ ఆదర్శమని అదే విధంగా అంబేద్కర్ విధానం వల్ల భారతదేశంలో ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ధి పొందిందని అంబేద్కర్ ఒకే వర్గానికి ఒకే జాతికు చెందిన వాడు కాదని అందరివాడని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో నిజాంసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మయ్య సర్పంచులు అంజయ్య, మోహన్, సుమిత్ర శ్రీనివాస్, బ్రహ్మం, పోచయ్య, నారాయణ , ఉప సర్పంచ్ పోచయ్య, అనీష్, డిసిసి ప్రధాన కార్యదర్శి బలరాం నాయకులు అజయ్ కుమార్, శ్రీనివాస్, గాండ్ల రమేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుడు వెంకటేష్ చారి



**విజేత తాండూరు :** తాండూరు నియోజకవర్గం పెద్దెముల్ మండలం గాజీపూర్ గ్రామంలో బాబా సాహెబ్"డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో తెలంగాణ ఉద్యమ కారుడు వెంకటేష్ చారి, మరియు గ్రామ యువ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ యువ నాయకుడు వెంకటేష్ చారి మాట్లాడుతూ.. నవ సమాజ సమానత్వం కోసం పోరాడి, భారత రాజ్యాంగానికి బలమైన పునాది వేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ . ఆయన ఆశయాలు మనందరికీ మార్గదర్శకలు ఆయన చూపిన మార్గంలో నడుద్దాం గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి నిరంతరం అభ్యున్నతి కోసం పాటుబడిన మహానీయు వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సమానత్వంతో కూడిన అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**విజేత,భీమవరం ;** భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ తో పాటు నివాళులర్పించిన వారిలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ్ కుమారి, తదితర జిల్లా అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. సంఘటితంగా ఉండటం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. డాక్టర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అసమానతలను తొలగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటున్నామని తెలిపారు. ఉన్నత విద్య ద్వారానే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవు తుందని, విశ్లేషణాత్మక విద్యతో వ్యక్తి చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. విద్యను అధిరోహించిన వారు సమాజానికి ఉపయోగపడేలా మారాలని సూచించారు. విద్య, ఐక్యత, క్రమశిక్షణ ద్వారానే సమానత్వం సాధ్యమని, కులరహిత సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. స్వతంత్ర భారత రాజ్యాంగ రూపకల్పన ద్వారా దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. "విద్య-ఐక్యత-క్రమశిక్షణ" అనే నినాదం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, విద్య ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.పాశ్చాత్య దేశాలు సైతం అంబేద్కర్ జయంతిని "డాక్టర్ అంబేద్కర్ డే ఆఫ్ ఈక్వాలిటీ"గా గుర్తించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. సామాజిక స్వేచ్ఛ లేకుండా చట్టపరమైన స్వేచ్ఛలకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. అంబేద్కర్ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని, దేశంలోని అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయు డని కొనియాడారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్తుతిస్తూ పాటల గీతాలాపన ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముందుగా భీమవరం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ మరియు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ కుమారి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, భీమవరం ఆర్.డి.ఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,



డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారి ఇ.నారాయణ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. పిచ్చయ్య, డివిఎంసి సభ్యులు, దళిత సంఘ నాయకులు, విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**విజేత, శ్రీశైలం ప్రాజెక్టు :** శ్రీశైలం మండలం సున్నిపెంట నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్టోర్స్ సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.'జై భీమ్', 'అంబేద్కర్ అమర్ రహే' నినాదాలతో స్టోర్ సెంటర్ మార్మోగింది.ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల అధ్యక్షుడు వేషపోగు కమలాకర్ మాట్లాడుతూ, అంబేద్కర్ కలలు గన్న సమసమాజ స్థాపనకు విద్యే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. యువత చదువులో ముందుండి, తమ హక్కులను కాపాడుకోవాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, హక్కుల పరిరక్షణలో అది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రసన్న బాబు,మండల ట్రెజరర్ యలమంటి రాజ్ కుమార్,మండల సబ్ ట్రెజరర్ మేకల కిషోర్ బాబు, మండల వైస్ ప్రెసిడెంట్ నారి పవన్, నారి రాజు, జవ్వాజి చిన్నరాజు, బండూరి ప్రవీణ్ బాబు, మండల జాయింట్ సెక్రెటరీ దర్శనం రమేష్, జవ్వాజి చిన్న బాబు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పులుకూరి రాము, ఆలేటి ప్రదీప్,దర్శనం సురేష్, శ్రీశైలం మండల ఈసీ మెంబర్స్ కే రాజేష్, వై సతీష్,ఎం ఇసాక్,బి కిరణ్, బి దేవదానం,విజయ్,బి టిల్లు, వై. సతీష్ తదితరులు పాల్గొన్నారు.


# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ. జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవ డం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు.

# నేనూ వాళ్ల బాటలోనే...!



సుహాస్ - శివానీ నాగారం జంటగా నటించిన 'హే భగవాన్' చిత్రం పేరు మార్చుకుంది. సెన్సార్ బోర్డు సూచనల మేరకు ఈ టైటిల్‌ని 'హే బల్వంత్'గా మార్చినట్లు చిత్ర బృందం ప్రకటించింది. గోపీ అచ్చర తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది కథానాయిక శివానీ నాగారం.

"అంబాజీ పేట మ్యారేజి బ్యాండు' తర్వాత సుహాస్‌తో నాకిది రెండో సినిమా. అందులో కథతో పాటు నా పాత్ర చాలా గాఢతతో నిండి ఉంటుంది. కానీ, ఈ సినిమా ఆద్యంతం వినోదాత్మకంగానే ఉంటుంది. నా పాత్ర అమాయకంగా కనిపిస్తూనే అందర్నీ నవ్విస్తుంటుంది. నేనెంతో ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్రిది. ఇందులోని తండ్రీ - కొడుకుల అనుబంధం అందరి మనసుల్ని హత్తుకుంటుంది. విరామ సన్నివేశాలు ప్రతి ఒక్కర్నీ ఆశ్చర్యపరిచేలా ఉంటాయి. సుహాస్ నాకు మంచి మిత్రుడు. ఈ సినిమాలో మా ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాల్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. అలాగే సుహాస్ - సుదర్శన్‌ల ట్రాక్‌తో పాటు వెన్నెల కిశోర్ పాత్ర కూడా చాలా నవ్విస్తుంది. దీంట్లో నరేశ్ చేసే ఫ్యామిలీ బిజినెస్ ఏంటన్నది తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. దీనితో హ్యాట్రిక్ కొడతాననే నమ్మకముంది".

"నేను నటిని అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ఇంట్లో వాళ్ల ప్రోత్సాహంతో ఇక్కడికి రావడం.. లక్కీగా ఆరంభంలోనే మంచి సినిమాలు పడటం.. నాకు చక్కటి గుర్తింపు తెచ్చిపెట్టింది. నా దృష్టిలో సినిమా అంటే సినిమానే. కథ, పాత్ర నచ్చితేనే ఏదైనా ఒప్పుకుంటా. ఎందుకంటే నేను ఎలాంటి నేపథ్యం లేకుండా ఇక్కడి దాకా వచ్చా. ప్రేక్షకులిచ్చిన ఆ గుర్తింపును నిలుపుకోవడమే నాకు ముఖ్యం. నాకు వంద సినిమాలు చేయాలని లేదు. చేసినవి అయిదు చిత్రాలైనా మంచి కథలతోనే చేస్తాను. నాకు కథ నచ్చిందంటే కాంబినేషన్‌తో సంబంధం లేకుండా సినిమా ఒప్పుకుంటా".

"ప్రస్తుతం నటులతో పాటు రచయితలు, దర్శకులు ఎక్కువయ్యారు. తెలుగమ్మాయిలకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రేక్షకులు చిన్న - పెద్ద సినిమాలని తేడాలు చూపించట్లేదు. కంటెంట్ బాగుందంటే చిన్న చిత్రాల్ని కూడా పెద్ద సినిమాలు చేసేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో చాలా మంది నాతో వెంట వెంటనే సినిమాలు చేయకపోతే కనిపించకుండా పోతావని సలహాలిచ్చారు. కానీ, నేను సినిమాల పరంగా ఆచితూచే అడుగులేస్తున్నా. 'ఈ అమ్మాయి ఎప్పుడూ మంచి సినిమాలే చేస్తుంది' అనే మాట అందరి నోట వినాలని ఉంది. సాయిపల్లవి, నిత్యామేనన్ లాంటి వాళ్లంతా సెలక్టివ్‌గానే సినిమాలు చేస్తున్నారు. నేనూ వాళ్ల బాటలోనే ముందుకెళ్తా".

"నటిగా నాకు అన్ని రకాల జానర్లు చేయాలని ఉంది. రొమాంటిక్ కామెడీ చిత్రాల్ని ఎక్కువ ఇష్టపడతా. నేను నటించిన సినిమాలు ఓటీటీలోకి రావడం వల్ల అన్ని భాషల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు.. తెలుగులో రెండు చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే ఆ చిత్ర వివరాల్ని అధికారికంగా వెల్లడిస్తా".

# 'జై హనుమాన్' సన్నాహాలు



'హను-మాన్' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఇప్పుడాయన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్'ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. రిషబ్ శెట్టి టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఇది వచ్చే వారం హంపీలో లాంఛనంగా ప్రారంభం కానుందని సమాచారం. దీనికి ఈనెల 22వ తేదీని ముహూర్తంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. రామాయణంతో ముడిపడిన ఈ మైథలాజికల్ యాక్షన్ చిత్రం కోసం ప్రశాంత్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తయినట్లు ప్రచారం జరుగుతోంది. సినిమా ప్రారంభం రోజునే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశముంది.

## అల్లు అర్జున్‌ను కలవాలంటే 42 రూల్స్..

# క్షమాపణలు చెప్పిన కావేరి





స్టార్ హీరో అల్లు అర్జున్‌ను ను కలవాలంటే 42 నిబంధనలు తప్పకుండా పాటించాలంటూ బ్రాండ్ స్ట్రాటజర్ కావేరి బరూవా చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యలు తప్పుగా బయటకు వెళ్లాయని అన్నారు. తనవల్ల సదరు కథానాయకుడు గౌరవానికి భంగం వాటిల్లి ఉంటే అందుకు విచారిస్తున్నట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

"గత కొన్ని రోజులుగా నా పాడ్‌కాస్ట్‌కు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఆ పాడ్‌కాస్ట్‌లో నేను కొన్ని ప్రకటనలు చేశా. అల్లు అర్జున్‌ను కలిసినప్పుడు చేయాల్సినవి.. చేయకూడనివి అంటూ 42 నిబంధనలు ఉంటాయని అన్నాను. ఇలా ప్రకటించడం సరైనది కాదని మరోసారి స్పష్టం చేస్తున్నా. నిబంధనలకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరించని పత్రాలు లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. అల్లు అర్జున్ లేదా ఆయనకు సంబంధించి '42 నిబంధనల' పత్రమేమీ లేదు. పాడ్‌కాస్ట్‌లో నా మాటలు అలా దొర్లిపోయాయి. అవి వాస్తవం కాదని గుర్తించాలి. ఇలా మాట్లాడటం వల్ల సదరు కథానాయకుడి గౌరవ, ప్రతిష్ఠకు భంగం వాటిల్లినట్లు తెలిసింది. అందుకే నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. నా వల్ల కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా" అని కావేరి బరూవా ప్రకటించారు.

పాడ్‌కాస్ట్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "నటీనటుల విషయంలో ఒక్కొక్కరికీ ఒక్కోవిధమైన వ్యక్తిత్వం ఉంటుంది. అల్లు అర్జున్‌తో మరో రకమైన అనుభవం నేను ఎదుర్కొన్నా. ఆయనతో ఒక యాడ్ షూట్ చేశాం. దక్షిణాది నటులను కలిసే విషయంలో ఒక పద్ధతి ఉంటుంది. వాళ్ల పరివారం ఎక్కువ. అల్లు అర్జున్‌ను కలవడానికి ముందు ఏం చేయాలి? ఏం చేయకూడదు లాంటి 42 నిబంధనలు ఉంటాయి. ఈ విషయంలో మేనేజర్లు చాలా కఠినంగా ఉంటారు. హీరోకు షేక్‌హ్యాండ్ ఇవ్వొద్దు. తగిన దూరం పాటించాలి. హీరో సెట్‌లో ఉండగా ఫోన్ వినియోగించకూడదు" అంటూ కావేరి బరూవా అభిప్రాయం వ్యక్తంచేశారు.

# ఏఐ.. నిశ్శబ్దంగా సినిమా భాషని తిరగరాస్తోంది

చిత్రపరిశ్రమలో తదుపరి పెద్ద విభజన.. ఏఐ(కృత్రిమ మేధ)ని స్వీకరించేవారికి, వ్యతిరేకించేవారికి మధ్య ఉండదని, ఆ సాధనాలతో మేధో సంపత్తిని నిర్మించేవారికి, వాటిని ఉపయోగించేవారికి మధ్య ఉంటుందని అంటున్నారు హీరో రానా. తాజాగా



ఆయన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌లో తొలి రోజు "ఏఐ వర్సెస్ క్రియేటివిటీ: స్కిల్లింగ్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ ది ఇంటెలీజెంట్ ఎకానమీ" అనే సెషన్‌లో భాగమైన రానా కృత్రిమ మేధ సినిమాలపై చూపుతున్న ప్రభావం గురించి మాట్లాడారు. "నిశ్శబ్దంగా సినిమా భాషను తిరగరాస్తోంది కృత్రిమ మేధ. గతంలో ఒక షాట్ పూర్తి చేయడానికి 3 నుంచి 5 రోజులు పట్టేది. కానీ ఇప్పుడు అది కేవలం రెండు నుంచి మూడు గంటలకు తగ్గింది. అంతేకాకుండా ఒక చిత్రనిర్మాత షూటింగ్ ప్రారంభం కాకముందే తన సినిమాను చూడవచ్చు. ఇది నటుల స్థానాన్ని కూడా భర్తీ చేయగలదు. కానీ కథ చెప్పడం, సందర్భాన్ని అర్థం చేసుకోవడం లాంటి కొన్ని ప్రధాన నైపుణ్యాలను ఏఐతో భర్తీ చేయలేమ"ని అన్నారు.

# కథ ఇంకా పూర్తి కాలేదు



ఒకప్పుడు తన అకౌంట్‌లో రూ.50వేలు చూడటం ఓ కల అని విశ్వక్ సేన్ (ఎఅంస్త్రఘ్నుని ాావఅ) అన్నారు. 'హిట్' సినిమాకు అడ్వాన్స్ బ్యాంక్‌లో పడే వరకూ తన అకౌంట్‌లో అంత డబ్బు ఎప్పుడూ చూడలేదని గుర్తుచేసుకున్నారు. తాజాగా ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్న ఆయన కెరీర్ ప్రారంభ రోజుల గురించి పంచుకున్నారు.

"మా నాన్న కరాటే నేర్పించేవారు. దానివల్ల డబ్బులు రావడం లేదని కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లోకి వచ్చారు. నేను పుట్టినప్పుడు మాకు సొంత ఇల్లు కూడా లేదు. పెద్ద చదువులు చదవాలంటే డబ్బులు ఎక్కువవుతాయని డిగ్రీలో చేరాను. నా అకౌంట్‌లో రూ.లక్ష చూస్తే చాలు అనుకున్నాను.

'ఫలక్‌నుమా దాస్' రిలీజ్ అయిన తర్వాతనే మొదటిసారి నా అకౌంట్‌లో అంత డబ్బు చూశాను. అంతకు రెండు రోజుల ముందు 'హిట్' సినిమాకు అడ్వాన్స్ ఇచ్చినప్పుడు బ్యాంక్ ఖాతాలో రూ.50వేలు చూసి ఆనందించాను"."నేను ఏ విషయాన్ని అయినా ముక్కుసూటిగా చెబుతాను. దానివల్ల కొన్నింటిని కోల్పోయాను. కానీ, కొన్ని విషయాల్లో గర్వంగా ఉన్నా. ఇంట్లో, బయట.. ఎక్కడైనా ఒకేలా ఉంటాను. చిన్నప్పటినుంచి ఎలా ఉన్నానో, ఇప్పుడు కూడా అలానే ఉన్నా. ఇండస్ట్రీకి వచ్చాను కదా.. అని సడన్‌గా బుద్ధుడిలా మారిపోలేను. నా దృష్టిలో ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే మనిషి బతికి ఉన్నా వృథానే. అందుకే దాన్ని వదులుకోను. క్యారెక్టర్‌ని కోల్పోతే మనపై మనకే గౌరవం పోతుంది. ఇలాఉంటే ఇండస్ట్రీలో రాణించలేనని చాలామంది భయపెట్టారు. 'కొన్ని రోజుల్లోనే వెళ్లిపోతావు', 'ఉండనివ్వరు నిన్ను' అని అన్నారు. మన సినిమాలే మన గురించి మాట్లాడతాయని నమ్ముతాను. సినిమా హిట్ అయితే అందులో హీరో ఎవరు అని కూడా చూడకుండా థియేటర్‌కు వస్తారు. అలాగే కథ బాగోకపోతే హీరో మనవాడే కదా అని అనుకొని సినిమాను ఎవరూ హిట్ చేయరు" అని అన్నారు.

'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా చేధించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భాగానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.


# కథ ఇంకా పూర్తి కాలేదు

'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా చేధించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భా?గానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.




printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com